# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 24, డిసెంబర్ 2022 | 16 పేజీలు





2లో...

## 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

**భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** రానున్న 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రధానోపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారులకు ప్రధానోపాధ్యాయులు టిఎస్ఎంఎస్ ప్రిన్సిపాల్స్ కెజిబివి స్పెషల్ ఆఫీసర్లతో జరిగిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రానున్న 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీరణ శాతం పెరిగేలా కృషి చేయాలని, అలాగే రివిజన్ క్లాసులు నిర్వహించాలని, స్లిప్‌టెస్టులు నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి

# నేను రాను సారో.. దామరచర్లకు



**ఆరు నెలలుగా ఖాళీగా ఉన్న తహసీల్దార్ సీటు**

**ఇక్కడకు వచ్చేందుకు జంకుతున్న అధికారులు**

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** జిల్లాలో అది తెలంగాణ రాష్ట్ర సరిహద్దు మండలం. సహజ వనరులు దండిగా.. రెండు వైపులా కృష్ణా, మూసీలాంటి జీవనదులు నిండుగా.. శరవేగంగా జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధి మెండుగా ఉన్న దామర చర్లకు గతంలో అధికారులుగా బాధ్యతలు తీసుకునేందుకు తీవ్రంగా పోటీ పడేవారు. పైరవీలు చేసి మరీ కుర్చీ దక్కించుకునే వారు. కానీ ఇపుడు సీన్ రివర్స్ అయింది. దశాబ్దాలుగా పేరుకుపోయిన అక్రమాల భాగోతం.. అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లు, వెరసి మండల స్థాయి కీలక పోస్టులు ఖాళీగా దర్శనమిస్తుండగా ఇంఛార్జ్‌ల పాలనలో అక్రమాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. తహసీల్దార్, ఎంఈవో, ఉపాధి హామీ ఏపివో తదితర పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

2లో..

కీలకమైన మండల తహసిల్దార్ ఆరు నెలల క్రితం రాత్రికి రాత్రే బదిలీ అయిపోయారు. దీనికి రాజకీయ ఒత్తిళ్లే కారణమని ఆరోపణలు వ్యక్తమయ్యాయి. దీంతో నాటి నుండి నేటి వరకు డిప్యూటీ తహసిల్దారే ఇంఛార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. దీనిని అలుసుగా తీసుకొని భూ కబ్జాదారులు యథేచ్ఛగా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ రాత్రికి రాత్రే ఆక్రమించేస్తున్నారు. చుట్టూ అటవీ భూములు, ప్రభుత్వ భూములు వేలఎకరాలలో ఉన్నట్లుగా రికార్డులు చెపుతున్నా నిజానికి ఎక్కడా కూడా ప్రభుత్వ భూములు ఖాళీగా లేకపోవడం గమనార్హం. గతంలో స్వాతంత్ర్య సమర యోధుల పేరిట డి.ఫామ్ పట్టాల పేరిట విచ్చలవిడిగా అధికారులు రికార్డులలో నమోదు చేసి నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇక పునరావాస గ్రామాల సాకుతో



# వైరస్‌తో.. వణుకు

- మరోసారి కరోనా వైరస్ వ్యాప్తి
- నిబంధనలు పాటించాలంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- ఒమిక్రాన్ సబ్ వేరియెంట్ బిఎఫ్-7
- వైద్యాధికారులతో మంత్రి హరీశ్‌రావు సమావేశాలు
- ప్రజల్ని అప్రమత్తం చేయాలని సూచన



**నడిగూడెం, ప్రభాతవార్త**

ప్రపంచంలోని పలు దేశాల్లో మరోసారి కరోనా వైరస్ వ్యాప్తి చెందుతుంది. ఈ క్రమంలో జనం ఆందోళన చెందుతూ అప్రమత్తమవుతున్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం, మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్ నిబంధనలు పాటించాలంటూ ఆదేశాలు జారీ చేశాయి. దీంతో జనం కోవిడ్ బారిన పడకుండా జాగ్రత్త పడుతున్నారు. ఇప్పుడిప్పుడే తిరిగి మాస్కులు ధరిస్తున్నారు. భౌతిక దూరం పాటించాలని సూచించడంతో జనం మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

2019లో చైనా దేశంలో వ్యాప్తి చెందిన కరోనా వైరస్ మెల్లమెల్లగా ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో వ్యాప్తి చెందిన సంగతి తెలిసిందే. మొదటి దశలో ఎంతో మంది కోవిడ్ బారిన పడి మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. రెండవ దశ, మూడవ దశలో కొంత మేరకు వైరస్ వ్యాప్తి తగ్గింది. దీంతో జనం ఊపిరి పీల్చుకున్నారు. తిరిగి కరోనా వైరస్ వ్యాప్తి చెందుతుందని జనం ఊహించలేదు. ఒక్కసారిగా చైనాలో ఒమిక్రాన్ సబ్ వేరియెంట్ బిఎఫ్-7 వ్యాపించడంతో ప్రపంచ దేశాలన్నీ అప్రమత్తమయ్యాయి. అక్కడి పరిస్థితులను గమనించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యాధికారులతో సమావేశాలు నిర్వహించి జనం వైరస్ బారిన పడకుండా




జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావులు వైద్యశాఖ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మాస్కులు ధరించేలా భౌతిక దూరం పాటించేలా ఆక్సిజన్ సిలిండర్లు అందు బాటులో ఉంచేలా కరోనా కిట్స్ సిద్ధంగా

2లో...



## కేంద్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలను ఎండగడదాం

2లో ...

**భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** తెలంగాణ రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలను బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎండగడదామని ప్రభుత్వ చీఫ్ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక రైతుబజార్



2లో...

## ఓటర్ల జాబితా సవరణపై జాయింట్ కలెక్టర్ సమీక్ష

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త**

ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై శుక్రవారం నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయంలో బిఎల్‌వోలతో సమీక్షించారు. ఆయన ఆయా గ్రామాలలో, పట్టణంలో నూతన ఓటర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివరాల కంప్యూటరీకరణపై బిఎల్‌వోలను ప్రశ్నించారు. తహసిల్దార్ వాసికర్ల సరిత మండలంలో 34,462 మంది ఓటర్లు ఉన్నారని,

## ముఖ్యమంత్రివి మోసపూరిత వాగ్దానాలు

## ఎమ్మెల్యే ఈటల రాజేందర్



16లో..

## నేను రాను సారో.. దామరచర్లకు..

**(మొదటి పేజీ తరువాయి..)**

కేటాయించిన భూములకంటే రెండురెట్లు అధికంగా రికార్డులలో నమోదు జరిగినట్లు సమాచారం. అప్పటి అధికారులను మచ్చిక చేసుకున్న కొందరు కొన్ని వందల సంఖ్యల్లో నకిలీ పాస్ పుస్తకాలను తయారు చేసి బ్యాంకులను కొల్లగొట్టిన చరిత్ర దామరచర్లదే. ప్రస్తుతం రెవిన్యూ వ్యవస్థ ప్రక్షాళన పేరుతో వీఆర్వో వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేయడంతో అక్రమాల గుర్తింపు కష్టసాధ్య ంగా మారి ఇంఛార్జ్ పాలకులు, నాయకుల ఒత్తిళ్లకు వారిచ్చే ముడుపులకు లొంగిపోయి ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పారిశ్రామిక అభివృద్ధి పుంజుకోవడంతో భూముల ధరలు ఆకాశాన్నంటే పరిస్థితి ఉండగా కోట్లు దండుకునేందుకు మండల అధికారులు లేకపోవడం అక్రమార్కులకు అనుకూలంగా మారినట్లయిందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తునా న్నరు. ఇక మండల విద్యాధికారి పరిస్థితి కొన్నిసంవత్సరాలుగా ఇం ఛార్జ్ల పాలనలోనే సాగుతుండగా ప్రభుత్వం రెగ్యులర్ ఎంఈవోలను కేటాయించకపోవడంతో ఒక్కొక్క అధికారికి నాలుగైదు మండలాల బాధ్యతను చూసే పరిస్థితి నెలకొనడం శోచనీయం. కూలీల భద్రత కోసం ఏర్పాటు చేసిన ఉపాధి హామీ, ఏపివో పోస్టులలో సైతం ఇంఛార్జ్ ఉండటంతో పనుల్లో, బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం జరుగుతుంద ని సాక్షాత్తు మండల సభలోనే ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేయడం గమనార్హం. తహసిల్దార్ పోస్టు కోసం ఉన్నతాధికారులు దామరచర్ల వెళ్లాలంటూ నలుగురు అధికారులను కేటాయించినా ఒక్కరు కూడా అక్కడకు మాత్రం మేం వెళ్లలేమంటూ, అవసరమైతే దీర్ఘకాలిక సెలవులపై అన్నా వెళతాం కానీ దామరచర్లలో మాత్రం ఉద్యోగాలు చేయం బాబోయ్ ...అంటూ మొర పెట్టుకున్నట్లు రెవిన్యూ వర్గాలలోనే చర్చించుకోవడం దామరచర్ల మండల దుస్థి తికి నిదర్శనంగా చర్చించుకుంటున్నారు.

## వైరస్‌తో వణుకు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉంచేలా, ఐసోలేషన్ గదులను ఏర్పాటు చేసేలా అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. దీంతో ఒక్కసారిగా జనం అప్రమత్తమయ్యారు. వైరస్‌తో అంతగా ఇబ్బంది ఉండదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటూనే మరోవైపు జనం కరోనా బారిన పడకుండా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది. ఇందుకు కారణం చైనాలో బిఎఫ్-7 వైరస్ వేగంగా వ్యాప్తి చెందడం. ప్రతి రోజు చైనాలో 10 లక్షల మందికి బిఎఫ్-7 ఒమిక్రాన్ సబ్‌వేరియెంట్ సోకుతున్నట్లు సమాచారం. పలువురు మృత్యువాత కూడా పడుతున్నారు. దీంతో భారత ప్రభుత్వం కూడా ఒకడుగు ముందుకేసి మరిన్ని చర్యలు చేపట్టింది. వైరస్ వేగంగా వ్యాప్తి చెందడంతో కరోనా ఫోర్త్ వేవ్‌గా పరిగణించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. 2019 తరువాత కరోనా వైరస్ ఆల్ఫా, బీటా, డెల్టా వేరియెంట్‌లుగా మార్పు చెందిన ఆ తరువాత ఒమిక్రాన్ వేరియెంట్‌గా రూపాంతరం చెంది ప్రస్తుతం బిఎఫ్-7గా వైరస్ వ్యాపిస్తుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరు మాస్కులు ధరించాలని గ్రామాల్లో ప్రజలను చైతన్యపరచి వైరస్‌పై అవగాహన కల్పించాలని సూచించడం, పెద్ద ఎత్తున ప్రచారాలు చేపట్టడంతో ఆందోళన చెందుతున్న జనం అప్రమత్తమవుతున్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది కూడా గ్రామాల్లో ప్రజలు మరోసారి వైరస్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. జనం గుమిగూడవద్దని, సదరు ప్రదేశాల్లో భౌతిక దూరం పాటించాలని, మాస్కులు విధిగా ధరించాలని వైద్య సిబ్బంది పేర్కొంటుంది. జ్వరం, జలుబు, దగ్గు, వంటి నొప్పులు తదితర లక్షణాలు ఉంటే వెంటనే అందుబాటులోని డాక్టర్లను సంప్రదించి తగిన వైద్య చికిత్సలు చేయించుకోవాలని సూచిసు ్తన్నారు. ఏది ఏమైప్పటికీ ఫోర్త్‌వేవ్ ప్రారంభ దశలో ఉన్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఒక వైపు ప్రభుత్వాలు, మరో వైపు వైద ్యశాఖ అధికారులు సూచిసు ్తన్నారు.

## 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రత్యేకంగా తర్ఫీదు ఇవ్వాలని, మోడల్ ప్రశ్నలు ఇచ్చి సమాదాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ప్రతీరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఒక షెడ్యూల్ ప్రకారం భోధన చేయాలని, 100 శాతం ఉత్తీర్ణత వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద వసతుల ఏర్పాటుకు ప్రధానోపాధ్యాయులు శ్రద్ధతో పనిచేస్తున్నారని, పాఠశాలను ఆహ్లాదకరంగా, అందంగా తీర్చివదిద్దితే అంద రికీ ఉపయోగపడుతుందన్నారు. కిచెన్ గార్డెన్‌లు అభివృద్ధి చేయడంలో విద్యార్థులకు కూడా మొక్కల పెంపకం పట్ల అవగాహన ఏర్పడుతుందని, చాలా పాఠశాలలో కిచెన్ గార్డెన్‌ల ద్వారా పండించిన కూరగాయాలను మధ్యాహ్నా బోజన కార్యక్రమంలో వినియోగించడం పట్ల కేంద్ర ప్రభుత్వ పరిశీలన టీంలు అభినందించడం జరిగిందన్నారు. బుధవారం బోధన కార్య క్రమం ద్వారా నిర్వహించే అబ్యాసన పద్దతులు, పిల్లలకు ఉపయోగ పడు తాయని బిగ్గరగా చదివించడం వల్ల గుర్తిండిపోతుందన్నారు. బుధవా రం బోదన ఉద్దేశ్యాలు, పేరెంట్స్ మీటింగ్‌లలో తల్లిదండ్రులకు చెప్పాలని టీచిం గ్ మెటీరియల్స్ తల్లిదండ్రులకు చూపాలన్నారు. తొలిమెట్టు కార్యక్ర మంలో విద్యాబోధన చేసేందుకు కమ్యూనిటీ యువతను బాగస్వామ్యం చేయడం జరిగిందని, వారిని ప్రోత్సహించి సహకారం అందించాలని సూ చించారు. వచ్చే మూడు నెలల్లో వెనుకబడిన పిల్లలపై శ్రద్ధ పెట్టి అభ్యా సన సామ ర్థ్యాలను పెంచేలా కృషి చేయాలన్నారు. జిల్లాలో అనేక పాఠశాల లకు దాత లు సహకారం అందిస్తున్నారని, వసతులు కల్పిస్తున్నారని ఇందు కు కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులను అభినం దించారు. ఈ కార్య క్రమ ంలో జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, సెక్టోరియల్ అధికారి అం డాలు, పీపుల్స్ ఫర్ ఇండి కోఆర్డినేటర్ అరుణ్, విద్యాశాఖ అధికారి పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితా సవరణపై జాయింట్ కలెక్టర్ సమీక్ష

**(మొదటి పేజీ తరువాయి..)**

నూతన ఓటర్ల కోసం 2628 మందిని ఫారం-7 ద్వారా తొలగి ంచామని, ఫారం 8 ద్వారా 59 మంది తప్పుల సవరణ చేశామని, పుట్టిన రోజులు తప్పుగా నమోదైన వారు 2511 మంది ఉన్నారని, వారి వద్ద ఆధారాలను బట్టి మార్పులు చేశామని, మండలంలో 43 పోలింగ్ బూత్‌లు ఉ న్నాయని తెలిపారు. ఈసమావేశంలో డిప్యూటి తహసిల్దార్ స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్‌రెడ్డి, బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలను ఎండగడదాం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎదురుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణరెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ రైతుల మోటర్లకు మీటర్లు పెట్టే ప్రయత్నం జరుగుతుందని బిఆర్ఎస్ ఆద్వర్యంలో ఎదుర్కొంటున్నామన్నారు. అలాగే రైతులపట్ల కేంద్ర ప్రభుత్వం సవితి ప్రేమ చూపిస్తుందన్నారు. మాజి మంత్రి మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ బిజెపి దేవుని పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారని, కెసిఆర్‌కు తప్పా దేశంలో ఏ ప్రతిపక్ష నాయకుని గొంతు లేవడంలేదని, రైతుల కల్లాలకు వెచ్చించిన డబ్బులు కేంద్రం రికవరీ అడగడం దురదృష్టకరమన్నారు. తెలంగాణలో కెసిఆర్ అమలు చేస్తున్న పథకాలను దేశంలో అన్ని ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారని, దేశంలో మోడికి వ్యతిరేకంగా కేసిఆర్ పనిచేస్తున్నందున ఈడి దాడులు, సిబిఐ దాడులతో బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికైనా రైతు కల్లాలకు వచ్చించిన డబ్బులను అడిగే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజి ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, డిసిసిబి అధ్యక్షులు గొంగిడి మహేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ కమిటి చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్, ఎంపిపి నరాల నిర్మల వెంకటేస్వామి, జెడ్పిటిసి సుబ్బూరు బీరుమల్లయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, బొక్క కొండల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ అద్యక్ష, కార్యదర్శులు ఏవి కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కంచి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు కూర్మావతారం

**-మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన భద్రాద్రి రాముడు**





*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీస్వామి వారు వైకుంఠ ఏకాదశిఅధ్యయనోత్సవాలను పురస్కరించుకుని దశవతారాలలో భాగంగా మొదటి అవతారమైన మత్స్యావతారంలో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం అర్చకులు, అధికారులు ఉదయాన్నే మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ మత్స్యావతారంలో ఉన్న శ్రీసీతారామ చంద్రస్వామి వారి ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా కళ్యాణం జరిగే మిథిలాస్టేడియంకు తీసుకుని వచ్చారు. మత్స్యావతారంలో ఉన్న భద్రాద్రి రాముడిని భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నులారా వీక్షించారు. మహారాజభోగం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం తిరువీధి సేవ నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మధ్యాహ్నం హరికథ కాలక్షేపాన్ని నిర్వహిం చారు. శనివారం స్వామి వారు కూర్మావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.



**-నేడు కూర్మావతారం**

వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్స వాల సందర్భంగా నేడు శనివారం భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారు కూర్మావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. దేవతలు, రాక్షసులు మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకి అనే పామును తాడుగా చేసుకుని, అమృతానికై క్షీరసాగరాన్ని చిలుకుతున్న సమయములో ఏ ఆధారం లేక మందరగిరి మునిగిపోగా దేవతలు, రాక్షసుల ప్రార్ధనలపై శ్రీహరి కూర్మావతారాన్ని దరించి మందర పర్వతాన్ని తన వీపున నిలుపుకొని పైకెత్తి సహాయపడ్డాడని పురాణాలలో ఉంది. కూర్మావతారంలో ఉన్న రామయ్యను దర్శించుట వలన శనిగ్రహా సంబంధమైన దోషాలు తొలుగుతాయని వేదపండితుల ఉవాఛ.

## క్రైస్తవుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి

**-రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా**

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మండలంలోని తహాసీల్దార్ కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవులకు కానుకగా ఇచ్చే దుస్తులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ.. అన్ని మతాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాల వారిని గౌరివిస్తూ ప్రభుత్వ పరంగా పండుగలను నిర్వహిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది అన్నారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా పండగలు ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. క్రైస్తవులందరూ పండుగని సంక్షషంగా, ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వాయు కాలుష్యంతో ప్రజల ప్రాణాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న కంపెనీలు

*భూదాన్‌పోచంపల్లి రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*

మండలం, పట్టణ వ్యాప్తంగా కెమికల్ కంపెనీలు వదిలే కాలుష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా నేపద్యంలో శుక్రవారం మండల, పట్టణ కాంగ్రెస్ ఆద్వర్యంలో కెమికల్ కంపెనీల ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్ రెడ్డి హాజరై గ్రామంలోని కెమికల్ కంపెనీలను సందర్శించి కంపెనీలు ఏ విధమైన నిబంధనలు పాటిస్తున్నారో పరిశీలించి ఈ సందర్భంగా కంపెనీల ఎదుట కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెమికల్ కంపెనీలు తమ సొంత లాభం కోసమే నడుపుతున్నారుగాని ప్రజల ప్రాణాలను గాలికి వదిలేసు న్నారని, పోచంపల్లి మండలం ఇప్పటికే జల కాలుష్యంతో విలవిల లాడుతుండగా దానికితోడు కెమికల్ కంపెనీలు వదిలే విష వాయువులతో ప్రజలు



శ్వాస తీసుకోవడం కూడా కష్టంగా మారిందని ఈ కెమికల్ వాయువులు భూగర్భ జలాలను కూడా కలుషితం చేయడం జరుగుతుందని, వీటి ద్వారా ప్రజలకు కిడ్నీ క్యాన్సర్లు, సంబందిత వ్యాధులకు గువుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు, ఎమ్మెల్యే మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారని విమర్శించారు. కంపెనీలు నియంత్రణ పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన వస్తుందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం చేసి కాలుష్యకారక కంపెనీలను ముచ్చర్లకు తరలించే వరకు పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సామ మదు సూదన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణశాఖ అధ్యక్షులు పాక మల్లేశ్ యాదవ్, గునిగంటి రమేష్, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు మర్రి నర్సింహరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, జిల్లా నాయకులు ఉప్పునూతన వెంకటేశ్ యాదవ్, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శి, తోట శ్రీనివాస్, బండారు ప్రకాష్‌రెడ్డి, బొడిగె శంకరయ్య, బారత లవకుమార్, బోగ విష్ణు, మోటె రాజు, బాలమల్లేశ్, గునిగంటి వెంకటేశ్, కుమార్, సాయిరాం, తిరుమలేశ్, సతీష్‌చారి, కృష్ణరెడ్డి, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన కూలీ రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలి

*భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*

సివిల్ సప్లయి హమాలి కార్మికులకు పెంచిన కూలీ రేట్ల జివోను వెంటనే విడుదల చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డులో సివిల్ సప్లయి భువనగిరి ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద హమాలీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయి హమాలీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. దాని మూలాన నేడు పేద ప్రజలకు అందవలసిన రేషన్ బియ్యం ఆలస్యం అవుతుందన్నారు. వివిధ ప్రజలకు సకాలంలో సరుకులు పొందాలన్నా కార్మికులు చేస్తున్న సమ్మెను వెంటనే పరిష్కరించాలని



డిమాండ్ చేశారు. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి జరగవలసిన ఒప్పందం గత జనవరిలో చేయవలసి ఉండే కానీ సంవత్సరం దాటుతున్నా ఇంకా హమాలీ ఎగుమతి దిగుమతి రేట్లను పెంచకపోవడం దుర్మార్గమైన విషయం అన్నారు. అందుకే ప్రభుత్వం వెంటనే స్పందించి రేట్లను పెంచి జిఒను విడుదల చేయాలని గత జనవరి నుండి ఏరియాస్ సైతం అందించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని తెలియజేశారు. కార్మికులు చేస్తున్న సమ్మెకు ఏఐటియుసి వెన్నంటే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, హమాలీ కార్మికులు ముదిగొండ బస్వయ్య, మామిండ్ల సత్యానారాయణ, చొప్పరి సత్తయ్య, బొజ్జ గణేష్, పురుగుల స్వామి, పిన్నం జగన్, శ్రీను, పాశం అంజయ్య, జహంగీర్, రాజు, శోభ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పివి వర్ధంతి సభ



*భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*

మాజి భారత ప్రధాని పివి నర్సింహరావు వర్ధంతి సభను భువనగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పివి నర్సింహరావు వర్ధంతిని జిల్లా కాంగ్రెస్ ఓబిసి డిపార్ట్‌మెంట్ అధ్యక్షులు గోద రాహుల్ గౌడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పోత్నక్ మాట్లాడుతూ పివి నర్సింహరావు ఇంధిరాగాంధి మంత్రివర్గంలో కాంగ్రెస్ పార్టీకి క్రమశిక్షణగల కార్యకర్తగా కొన సాగుతూ, ఆర్దిక సంస్కరణలు, భూ సంస్కరణలు తెచ్చి హరిజన, గిరిజన బడుగు బలహీన వర్గాలకు భూమి విముక్తి చూపించి దార్శనీయులు అన్నారు. భారతదేశం ఆర్దిక సంక్షోభంలో ఉన్న తరుణంలో బంగారం తాకట్టుపెట్టిన పరిస్థితుల్లో ప్రధానమంత్రిగా వచ్చి మహోన్నతమైన వ్యక్తులను ఆర్దికవేత్తలను తీసుకువచ్చి భారతదేశం సుసంపన్నమైన దేశంగా అమేరికాతో, చైనాతో పోటీపడే విధంగా సంస్కరణలు తెచ్చి యువతకు, అన్ని వర్గాల ప్రజలకు భారత కీర్తిని చాటిని మహోన్నత గొప్ప నాయకుడు పివి నర్సింహరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్లు ఈరపాక నర్సింహ, పడిగెల ప్రదీప్, సర్పంచ్ సంఘం అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎస్సిసెల్ జిల్లా కన్వీనర్ దాసరి మదు, ఓబిసి జిల్లా కార్యదర్శి పార్వతి మల్లేశం, గుర్రాల శ్రీనివాస్, గ్యాస్ చిన్న, నక్కల రామకృష్ణ, శ్రవణ్, నరేష్, రంజిత్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగిలో రైతుబంధు పథకం కింద నిధులు మంజూరు

*భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*

యాసంగి 2022 రైతుబంధు పథకం కింద 2,61,052 మంది రైతులకు రూ.303.80 కోట్లు విడుదల చేయడానికి ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి గాను 20-12-2022 నాటికి పట్టాపొందిన రైతులందరూ అర్హులని, కొత్తగా పాస్ పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులు అకౌంట్ మార్పు చేసుకోవాలనుకునే రైతులు తమ బ్యాంకు పాస్ పుస్తకాన్ని మొదటి పేజి జిరాక్స్‌తో వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాలని రైతులందరూ 7-1-2023 లోపు కొత్త పాస్ పుస్తకాలు తీసుకున్న రైతులు బ్యాంక్ అకౌంట్ మార్పు చేసుకోవాలనుకునే రైతులు బ్యాంకు పాస్ పుస్తకాలు మొదటి పేజిని సంబందిత వ్యవసాయ విస్థరణ అధికారికి అందజేయాలని ప్రకటనలో తెలిపారు.

# రామలింగేశ్వర దేవాలయంలో దొంగతనం

*వలిగొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*

పులిగిల్ల గ్రామంలోగల రాముని గుట్టపై ఉన్న శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో హుండీ దొంగతనం జరిగిందని శుక్రవారం ఎస్సైకి ఆయల కమిటి సభ్యులు ఫిర్యాదు చేశారు. 2001లో పునఃనిర్మించిన ఆలయంలో నిత్యం పూజలు జరుగుతుండగా రెండు కొత్త హుండీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 22 రాత్రి 7 గంటలకు ఆలయ పూజారి పూజా కార్యక్రమాలు ముగించుకుని తలుపులు మూసివేసి తాళం వేసుకుని వెళ్లిపోయి మరునాడు ఉదయం 6 గంటలకు తలుపులు తెరిచి ఉండడాన్ని గమణించి ఆలయ కమిటి చైర్మన్ సర్పంచ్‌లకు సమాచారం ఇవ్వగా హుండీలు దొంగతనానికి గురై అందులో నగదును చోరీ చేశారని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# దివ్యాబాల విద్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

*భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*



స్థానిక దివ్యబాల విద్యాలయంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కటా చిన్నప్ప పాల్గొని చిన్నారులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దివ్యాబాల స్కూల్ చైర్మన్ రాజులు పాల్గొని కేక్ కట్‌చేసి చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని పండుగల కన్నా క్రిస్మస్ పండుగ అతి పెద్దదని తెలిపారు. ఏసు క్రీస్తు చెప్పిన బాటలో విద్యార్థులు నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరికృష్ణ, అద్యాపకులు ప్రభాకర్, జ్యోతి, సురేష్, శ్రీను, శరియాలు, సుందరి, రాము, మహేశ్వరి, ముక్ష తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా లాయర్స్ మహాసభను జయప్రదం చేయండి




*భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*

ఈ నేల 24న నల్లగొండ యుటిఎఫ్ భవనంలో జరిగే ఆల్ ఇండియా లాయర్స్ ఉమ్మడి నల్లగొండ జిల్లా 10వ మహాసభను జయప్రదం చేయాలని భువన గిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి.ఇస్మాయిల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భువనగిరిలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లాలోని లాయర్స్ సమస్యల పరిష్కారం కోసం ఈ మహా సభల్లో చర్చిస్తామని, లాయర్స్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పల్లెరాంరెడ్డి, జి.రవీందర్‌రెడ్డి, కె.బోపాల్‌రెడ్డి, జి.లింగయ్య, కె.కృష్ణ, రాజ్‌శేఖర్‌రెడ్డి, బొల్లెపల్లి కుమార్, బట్టు కిషన్, నేహాల్, ఇల్లయ్య, శంకర్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను సన్మానించిన డాక్టర్ రాజ్‌కుమార్

*భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*




జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఆర్‌కె హాస్పిటల్ నందు చావా ఫౌండేషన్ అధినేత డాక్టర్ రాజ్‌కుమార్ ఆద్వర్యంలో రైతు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఘనంగా సన్మానించి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతలేనిదే మానవ మనుగడ కష్టసాద్యమని అందరికీ అన్నంపెట్టే రైతన్నల పరిస్థితి ఈ మద్య కాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మట్టిని నమ్ముకుని వ్యవసాయం చేస్తున్న రైతులకు తమ ఫౌండేషన్ ద్వారా అభినందన కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

# అంగన్‌వాడిలో విద్యార్థుల పుట్టినరోజు వేడుకలు

*బీబీనగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*

మండలంలోని రాయరావుపేట గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొర్ర సంతోష రమేష్, ఉపాద్యాయురాలు శ్రీదేవి, అంగన్‌వాడి కార్యకర్త లక్ష్మి, ఆశ వర్కర్ కస్తూరి, తల్లులు పాల్గొన్నారు.

# మాల్‌లో మాజీ మంత్రి జానారెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

చింతపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త

చింతపల్లి మండలపరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లో శుక్రవారం ఉదయం నాంపల్లి మండలంలో జరిగే ఒక సమావేశానికి వెళుతున్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిని మర్రిగూడ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారిని కలుసుకొని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జానారెడ్డి మాట్లాడుతూ మాల్‌లోని ప్రజలంతా క్షేమమేనా.. వ్యాపారాలు ఎలా కొనసాగుతున్నాయి..వారిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రాబోవు కాలంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమనా న్నరు. అందులో భాగంగానే కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకులను ఒక్క తాటిపై తెచ్చేందుకు నల్లగొండ జిల్లావా ్యప్తంగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇటీవల రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్రతో కాంగ్రెస్ నాయకులలో ఉత్తేజాన్ని తీసుకు వచ్చిందనా న్నరు. అటు దేశంలో బిజెపి ప్రభుత్వం, ఇటు రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వాలను ప్రజలు చీదరించుకుంటున్నారని వారన్నారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబపాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించని నేత తన బినామి ఆస్తులను, కుటుంబీకులను కాపాడుకునేందుకే బిఆర్ఎస్ పార్టీ పెట్టారని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు వారు చేసే అన్ని పర్యవేక్షి స్తున్నారన్నారు. వారికి రాబోవు కాలంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు పూరె శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీను, రమేష్, నర్సింహ, రాములు,జంగయ్య తదితరులు పాల్గొనా న్నరు.

# గృహ నిర్మాణానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేస్తున్న చైర్మన్ పగడాల ముత్తు

సెంబర్ 23 ప్రభాతవార్త

రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం ఆర్‌కె.పల్లి గ్రామానికి చెందిన కొలుకులపల్లి యాదగిరి తన సొంత ఇంటి నిరా ్మణం కోసం ఆర్థికంగా ఇబ ్బంది పడుతుండగా కొద్ది రోజులు క్రితం యాదగిరి చెల్లెలె పెండ్లి చేసి అప్పుల బాధలో ఆర్థికంగా వెనుకబాటుకు గురై బాదపడుతున్న యాదగిరికి పగడాల కనకయ ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు ఆ యువకునికి గృహ నిర్మాణం పూర్తి చేసుకునేందుకు రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తమ కుటుంబాన్ని ఆదుకొని ఆర్థిక సహాయం అందజేసిన పగడాల ముత్తుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఎంతో మంది నిరుపేదలకు తన శాయశక్తులా ఆర్థిక సహాయం అందజేస్తూ



చింతపల్లి, నాంపల్లి, మర్రిగూడ, యాచారం, ఇబ్రహీంపట్నం, మంచాల తదితర మండలాల్లో ఆర్థికంగా వెనుకబాటుకు గురైన వారికి అం దజేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఈ కార్య క్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ శిరీష, ప్రవీణ్‌రెడ్డి, మొగి లి కిషన్, జాలగణేష్, పాపయ్య, లక్ష్మణ్, శివలింగం, కొండయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

# మహాసభలను జయప్రదం చేయండి

## ....వ్యకసా కార్యదర్శి నారి ఐలయ్య

నకిరేకల్,23డిసెంబర్,ప్రభాతవార్త:

ఈ నెల 29 ,30,31తేదీలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభలు ఖమ్మంలో జరుగనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో మహాసభల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ పాలకులుఎన్నికల సమయంలో ఓటర్లను మభ్యపెట్టి గెలుపొందిన తరువాత హామీలను విస్మరిస్తున్నారని ఆరో పించారు.పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను రక్షించుకోవాల్సి న అవసరం ఉందన్నారు. వ్యవసాయ కార్మికులకు పనుల లేకపోవడంతో వలసలు వెళ్లవలసిన దుర్భర పరిస్థితి ఏర్పడిందని ఆవేధన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మికుల సమస్య పరిష్కారానికై వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పోరాడుతుందన్నారు. ఖమ్మంలో బహిరంగ సభకు కేరళ



ముఖ్యమంత్రి పినరైవిజయన్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. వ్యవసాయకార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సభలను జయప్రదం చేయా లని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన వెంకులు,కేతేపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు చింతపల్లి లూర్థుమారయ్య, చవిగోని మారయ్య, నార్కెట్‌పల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు చెరుకు పెద్దులు, దండు నాగరాజు, నాయకులు సుదీర్, మర్రి బుక్కయ్య, పుట్ట సత్తయ్య , తదితరులు,పాల్గొన్నారు.

# రైతు బంధుకు ధరఖాస్తుల స్వీకరణ

చండూరుటౌన్,23డిసెంబర్,ప్రభాతవార్త:

నూతనంగా భూపట్టా పాస్‌బుక్ పొందిన రైతులు రైతు బంధు పొందేందుకు గాను ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రైతుబంధు పొందు తున్నవారు ధరఖాస్తు చేసుకునే అవసరంలేదని వారు పేర్కొన్నారు. ధం ఖాస్తు చేసుకునే రైతులు మండల వ్యవసాయ శాఖ నుండి ధరకాస్తు ఫారం తీసుకోవాలని భూపట్టా పాస్‌బుక్కు, ఎంఆర్‌వో డిజిటల్ సంతకం అయిన డిఎస్ పేపర్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్కు సేవింగ్ ఖాతాజీరాక్స్‌లు ధరఖాస్తుతో పొందుపరిచి వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

# ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి సూర్యాపేట



సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిపిన జిల్లా అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ నందు కలెక్టరేట్ సిబ్బందితో కలసి జిల్లా అదనపు కలెక్టర్ సెమీ క్రిస్మస్ వేడుకలను జరిపారు. ముందుగా క్రిస్మస్ కేకులు కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన సిబ్బందికి కేకులను అందించారు. ఈకార్యక్రమంలో కార్యాలయ ఎఓ శ్రీదేవి, కార్యాలయ సూపర్డెంట్ సురేందర్‌రెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# బహిరంగసభను విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు

ప్రభాతవార్త ప్రతినిధి సూర్యాపేట



ఈనెల 21న ఖమ్మంలో జరిగిన బహిరంగ సభను విజయవంతం చేసిన తెలుగుదేశం కార్యకర్తలకు నియోజకవర్గ ఇంచార్జి నాతాల రాంరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ధన్యవాదములు తెలిపారు. ఎనిమిది యేండ్లుగా పార్టీ ఉనికి లేకున్నా నియోజకవర్గం నుండి వేలాదిగా తరలి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని, తెలుగుదేశం నుంచి వెళ్లిన ప్రతి నాయకుడు తిరిగి తెలుగుదేశం పార్టీలోకి వచ్చి పార్టీని బలోపేతంచేసి, పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిందని,బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసిందన్నారు. దేశ రాజకీయాలు మారాలంటే అది కేవలం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాధ్యం అవుతుందన్నారు.

# సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

చండూరుటౌన్,23డిసెంబర్,ప్రభాతవార్త:

భారతదేశంలో దోపిడి శక్తులకు వ్యతిరేకంగా దోపిడి లేని సమసమాజాం నెల కొల్పాలనే మహత్తర ఆశయంతో పాటు దేశాన్ని బ్రిటిష్‌వారి కబంధ హస్తాలనుండి విముక్తి చేయాలనే ఉద్దేశ్యంతో 98 సంవత్సరాల క్రితం భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని, ఆవేడుకలను మండలంలోని ప్రతి గ్రామంలో పండుగలా జరుపుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ పార్టీ కార్యకర్తలను కోరారు.

# ఉచిత వైద్యశిబ్ధిరం ప్రారంభించిన ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ కల్చరల్ ,23డిసెంబర్,ప్రభాతవార్త:



నల్లగొండ మండలం చందనపల్లి గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో శుక్రవార ం గుడ్‌సమార్టర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిభిరాన్ని నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డిప్రారంభించారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య శిభిరాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఉచితంగా నిర్వహిస్తున్నవైద్య శిభిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలని వైద్య సేవలు అందిస్తున్న ఫౌండేషన్ కృషి అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రక్త పరీక్షలు,బిపి,షుగర్,కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పికోప్షన్ సభ్యులు తీగల జాన్ శాస్త్రి,ట్రస్టు నిర్వాహకులు మార్టిన్‌శాస్త్రి,కెనాడి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాదె రామ్‌రెడ్డి, సర్పంచ్ సురిగి మనెమ్మ, ఎంపిటిసి పెద్ది ఇందిరమ్మ వెంకటయ్య, కోట్ల జయపాల్‌రెడ్డి, గాదె రాజశేఖర్‌రెడ్డి, ఉప్పల మురళి, రామేష్, ప్రభాకర్,మదుసూదన్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

# తడిపొడి విధానంలో వరిసాగుపై అవగాహన

కొండమల్లేపల్లి,23డిసెంబర్,ప్రభాతవార్త:

మండలంలోని చింతకుంట గ్రామంలో కోర్‌కార్బన్‌సొల్యూషన్ నేతృ త్వంలో స్వామి వివేకానంద స్వచ్ఛంధ సేవా సంస్థ వారి సహకారంతో తడిపొడి విధానంలో వరి సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆసంస్థ వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈవిధానంలో వరిసాగుతో చీడపీడలు, పోటుతెగుళ్లనివారణకుఅదేవిదంగా పర్యావరణ రక్షించడంపై అవగాహన కల్పించనున్నట్లు, రైతులు పేరు నమోదు చేసుకోవాలని పేర్కొ న్నారు. ఇందుకోసం ఆధార్ , భూమి పాస్‌బుక్కు, బ్యాంకు అకౌంట్ జీరాక్స్‌లతో రెండు రోజుల్లో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

# చారిత్రక ఉద్యమాల ఘనత సిపిఐదే

ప్రభాతవార్త ప్రతినిధి సూర్యాపేట

అనేక చారత్రిక ఉద్యమాలు చేసిన ఘన చరిత్ర సిపిఐదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మబిక్షం భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈనెల 26 నుండి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని వారం రోజుల పాటు జరుపుకోవాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. అనేక చారిత్రాత్మిక పోరాటాల వేదికైన సిపిఐ 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో ఆవిర్భవించింది అన్నారు. స్వతంత్రానికి పూర్వం, స్వతంత్రం వచ్చిన తర్వాత అనేక పోరాటాలను ప్రజల పక్షాన నిర్వహించిందన్నారు. ముఖ్యంగా దేశ ప్రజల ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించాలని పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే అని ఆయన అన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలోనూ సిపిఐ మహోన్నతమైన పాత్ర పోషించిందన్నారు. అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించకపోతే భారతదేశాన్ని నిలువునా కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర సమితి సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, జిల్లా కార్యవర్గ సబ్యులు కంబాల శ్రీనివాస్, బూర వెంకటేశ్వర్లు, మూరగుండ లక్ష్మయ్య,రెమిడాల రాజు,ఖమ్మం పాటి అంతయ్య, ఎండి పాషా పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించడమే ఉపాధి కల్పన లక్ష్యం

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త*

అర్హులైన వారందరికీ ఉపాధి కల్పించడమే ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం లక్ష్యమని జిల్లా పరిశ్రమలశాఖ జిఎం తిరుపతయ్య అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లకుమళ్ల జ్యోతి భిక్షం అధ్యక్షతన ఉపాధి కల్పనపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సూక్ష్మతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాల కల్పనకు భారత ప్రభుత్వం ఈ పథకా న్ని అమలు చేస్తుందన్నారు. దీనిలో మూడు రంగాల



పరిశ్రమలకు ఉత్పత్తిరంగం, సేవారంగం, వ్యాపార రంగాల లో పెట్టుబడులు పెట్టుకునేందుకు ఈ పథకం దోహదపడుతుందని వివరించారు. ఉత్పత్తి రంగానికి రూ.50 లక్షల వరకు, సేవారంగానికి రూ.20 లక్షల వరకు ఈ పథకం వర్తిసు ్తందని వివరించారు. 15 నుండి 35 శాతం సబ్సిడి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ పథకానికి 18 సంవత్సరాలు పైబడిన వారితో పాటు ఆదాయ పరిమితి లేదని, కుటుంబానికి ఒక వ్యక్తి మాత్రమే అర్హులన్నారు. ఈ పథకంలో పరి శ్రమలతోపాటు పాడి పరిశ్రమ, పాల ఉత్పత్తుల తయారీ, కోళ్ల పెంపకం, గుడ్లు, మాంసం ఉత్పత్తి కొరకు కోళ్లు, టర్కీలు, బాతులు, చేపలు, తేనెటీగలు, పట్టుగు ళ్ల పెంపకం తదితరాలు చేపట్టవచ్చన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి రాపోలు నర్సయ్య, ఎండిఓ శంకరయ్య, పరిశ్రమలశాఖ ఏడి సత్యనారాయణ, కోఆర్డినేటర్ గోవిందరాజు, ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్, ఐపివోభరత్‌రెడ్డి, జ్యోతి పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవం



*చిట్యాల,23డిసెంబర్,ప్రభాతవార్త:*

చిట్యాల పట్టనంలోని రైతు వేదికలో ఏఈవో విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించినరైతు దినోత్సవంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ రైతులకోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెటి ందని, రైతులగురించి ఆలోచించే ఏకైకవ్యక్తి సిఎం కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధు, రైతు బీమా పథకాలు దేశంలోనే ఏ రాష్ట్రంలో లేవని అన్నారు. ఈ కార ్యక్రమంలో న ఉప్పల్‌రెడ్డి, సత్తయ్య, బిక్షంరెడ్డిసర్పంచ్‌బుర్రిరవీందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## గ్రీన్‌గ్రో పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు



*చిట్యాల,23డిసెంబర్,ప్రభాతవార్త:*

చిట్యాల మున్సిపల్‌లోని గ్రీన్‌గ్రో పాఠశాలలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా చిన్నారులు క్రిస్మస్ ఏంజెల్స్‌గా, సెయింట్ నికోలర్స్‌గా వివద వేశధారణలో అలరించారు. అనంతరం ఆటపాటలతో ఆలరించి, క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, పోలా గోవర్ధన్, ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్‌రూం ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలి

*మేళ్ళచెరువు డిసెంబర్ 23 ప్రభాతవార్త*

స్థానిక తహసిల్దార్ కారా ్యలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావు మాట్లాడుతూ మండలంలోని కందిబండ, హేమ్లతండా గ్రామాలలో ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్‌రూం ఇళ్లను ఉచితంగాపొందుటకు అర్హత గల నిరుపేదలు ఈనెల 31వ తేదీలోపులో తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల ని కోరారు. దరఖాస్తుతో పాటు ఆధార్‌కార్డు, రేషన్ కార్డు జతపరచాలని అన్నారు. ఈ సమావేశంలో మండల రెవి న్యూ ఇన్‌స్పెక్టర్ గార్లపాటి వాసుదేవరావుతోపాటు ప్రజాప్రతినిదులు, రెవిన్యూ ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక కుంకుమార్చనలు

*మేళ్ళచెరువు డిసెంబర్ 23 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా సామూహిక కుంకుమార్చనలు, అభిషేకములు, గుడిసేవలు, హారతులు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని నర్సింహాచార్యులు, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐషర్ ట్రాక్టర్ షోరూంలో రైతు దినోత్సవం



*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త*

నేరేడుచర్లలోని శ్రీగణేష్ ట్రాక్టర్ ఐషర్ షోరూంలో శు క్రవారం రైతు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకునా ్నరు.ట్రాక్టర్ డీలర్ పొల్లా నర్సింహారావు కేక్ కట్ చేసి పలువురు రైతులను శాలువాలతో సన్మానించారు. తమను ఇంతవరకు ఎవరు సన్మానించలేదని, రైతులను గుర్తించి ఐషర్ డీలర్‌ను సనా ్మనించడం ఆనందంగా ఉందని పలువురు రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కొడాలి భాస్కర్‌రావు, బారెడ్డి మట్టా రెడ్డి, పాల్వాయి రవి, బాలకృష్ణ, ఉప్పల రామ్మూర్తి, మేనేజర్ మలూ ్సర్, కా ్యషియర్ మమత, సిబ్బంది రాంబాబు, శంకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సన్మానం

*తిరుమలగిరి డిసెంబర్ 23 ప్రభాతవార్త*

రైతు దినోత్సవం సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో మున్సిపాల్టీకేంద్రంలో శు క్రవారం రైతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం అధ్యక్షులు పి. వెంకన్నయాదవ్ మాట్లాడుతూ దేశానికి రైతులు అన్నం పెడుతున్నారని రైతులను గౌరవించి ప్రతి సంవత్సరం ప్రభుత్వం గుర్తించి సన్మానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు వేల్పుల లింగయ ్యయాదవ్, గణేష్, సిహెచ్.లింగయ్య, బి.సోమయ్య,జక్కు ల రమేష్, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మహాసభలకు వేలాదిగా తరలిరండి

*దామరచర్ల డిసెంబర్ 23 ప్రభాతవార్త*

ఈ నెల 29, 30, 31 తేదీలలో ఖమ్మంలో నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం 3వ రాష్ట్ర మహాసభలను వేలాదిగా తరలి రావాలని సిపిఎం జిల్లా కమిటిసభ్యులు మాళోతు వినోద్‌నాయక్ అన్నారు. శుక్రవారం స్థానికపార్టీ కార్యాలయంలో మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. వ్యవసాయ రంగంలో కారి ్మకులు ముఖ్య భూమిక పోషిస్తున్నారని అన్నారు. చేతినిండా పనులు లేక కార్మికులు వలసలు పోయే దుస్థితి ఏర్పడిందన్నారు. కూలీరేట్ల పెంపుదలపై మహాసభలో చర్చిస్తారని, ఈ సభలకు కేరళ ముఖ్యమంత్రి పిన రయి విజయన్ వస్తున్నారని, సిపిఎం, రైతుసంఘం, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర నాయకులు పాల్గొనే ఈ సభకు పార్టీలక తీతంగా కార్మికులు వేలాదిగా తరలి రావాలని కోరారు. ఈ

## పాఠశాలలకు బీరువాలను బహూకరించిన పూర్వ విద్యార్థులు



*నాగార్జునసాగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ పైలాన్‌కాలనీలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలలకు శుక్రవారం 1991వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు ఆరు బీరువాలను బహూకరించారు. ప్రాథమికోన్నత పాఠశాల ప్రాధానోపాధ్యాయులు లక్ష్మణ్ ఆదర్శ ఉన్నత పాఠశాల ప్రధానోపాధా ్యయులు శేషు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం చాలా సంతోషకరమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు శ్యాంకుమార్, శివరామకృష్ణ, దాసరి హనుమంతు, శివాజీ, పాఠశాల ఉపాధ్యాయులు సతీష్‌కుమార్, రమణి, నాగ, పద్మ, తావూరియా, రమణ, స్పందన, కోటేశ్వరీ, శంకరయయ, విశ్రాంత ఉపాధ్యాయులు రాములు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## వైటిడిఏ డిప్యూటీ స్థపతి మోతిలాల్‌కు స్వాగతం



*నాగార్జునసాగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*

యాదగిరి శ్రీ లక్ష్మినరసింహ స్వామి వారి ప్రధానాలయ పునర్నిర్మాణం సజావుగా పూర్తయిన సందర్భంగా వైటిడిఏ డిప్యూటీ స్థపతి జటావత్ మోతిలాల్ నాయక్ ,హాథిరామ్‌బావ, బాలాజీ తిరుపతికి పాదయాత్ర చెపట్టారు. ఈ పాదయాత్ర ఈనెల 18వ తేదీన ప్రారంభమై 5రోజుల పాటు కొనసాగి ఆరవ రోజు శుక్రవారం నందికొండ మున్సిపాలిటీకి చేరుకుంది. వైఎస్ఆర్‌టిపి నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ రమావత్ స్వామినాయక్ స్వాగతం పలికి మోతిలాల్ స్వామికి ఘనంగా శాలువాతో సన్మానం చేశారు.. మోతిలాల్ నాయక్ పాదయాత్ర చేపట్టడం సంతోషంగా ఉందని తెలిపారు. మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ ఈ పాదయాత్ర గుడిపాడు, రాజోలు, రేణిగుంట మీదుగా సాగుతుందని జనవరి 2వ తేదీ వరకు తిరుపతి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటామని తెలిపారు. ఈ పాదయాత్రలో బోజు మహరాజ్, జయరాజ్ స్వామి, బాబులాల్ బావా, రాంజీ మహరాజ్, నరియా బావోజీ పాల్గొన్నారు.

## గోడపత్రిక ఆవిష్కరణ



*చిట్యాల,23డిసెంబర్,ప్రభాతవార్త:*

ఈ నెల 29న చలోఖమ్మ ం కార్యక్రమానికి వేలాదిగా తరలి రావాలని తెలంగాణవ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు కత్తుల లింగస్వామి కార్మికులకు పిలుపునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రంలో మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 29నుండి 31వరకు ఖమ్మం జిల్లాలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభలు జరుగుతున్నాయని, ఈ సభలకు ముఖ్య అతిథిగా కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్, మాజి పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరబద్రం, అఖిత భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి. వెంకట్‌లు హాజరవుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామికి అధిక నిధులు కేటాయించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని, అభివృద్ధి పేరుతో ప్రతిఏటా నిధుల కోత విధించడం జరుగుతుందని అవేధన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు కల్లూరి కుమారస్వామి, ఆరూరి శంభయ్య,గుడిసె లక్ష్మినారాయణ, లడే శ్రీనివాస్, అరూరి నరసింహ, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహాసభను విజయవంతం చేయండి



**కొండమల్లేపల్లి,23డిసెంబర్,ప్రభాతవార్త:**

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటు సమావేశాలలో ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పిఎస్ నల్లగొండజిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ బోడ సునీల్ మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఇక్కడ సోతెం సహదేవుడు మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించడంకోసం దేశంలో ఏకులం చేయని పోరాటం మాదిగ బిడ్డలు చేస్తున్నారనిఅన్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సమస్య పరిష్కారం జరగటంలేదని అన్నారు. పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టిఈ పోరాటానికి న్యాయమైన ముగింపు ఇవ్వాలన్నారు. జనవరి 6న బెంగుళూరులో జరిగే ఎంఆర్‌పిఎస్ జాతీయ మహాసభకు ప్రతి గ్రామంలోని పెద్ద సంఖ్యలోకార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎంఆర్‌పిఎస్ కొండమల్లేపల్లి మండల ఇన్చార్జ్‌గా అందుగుల తిరుపతయ్యమాదిగ, కోఇన్చార్జ్‌గా వస్కుల విజయ్ మాదిగగ, గౌరవ సలహాదారుగా బుడిగెపాక కోటిమాదిగను నియమించారు. ఈ కార్యక్రమంలో అందుగుల గుణశేఖర్, మహేష్, సాయి, ముదిగొండ నరేందర్, అనిల్, కలకొండ సంపత్, వెంకటేశ్వర్లు,మహేష్ వస్కుల రవి, ఆకారపు సురేష్, కాశి, వస్కుల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదిక వేడుకలు




**కొండమల్లేపల్లి,23డిసెంబర్,ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్‌రోడ్డులో గల రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియా పాఠశాలలో రైతువేదిక దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రైతుల గొప్పదనాన్ని , అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులు ఏవిదంగా నలిగిపోతున్నారో నృత్యంరూపంలో ప్రదర్శించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఎం. ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నెముక రైతని, వారిని గౌరవించాలని, దేశ పురోగతి వారి చేతిలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్హీన్ సుల్తానా, బాలయ్య, సువర్ణ, ప్రత్యూష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని రైతులకు సైల్యూట్ చేశారు

## పొలంలో నాట్లువేసిన విద్యార్థులు



**చిట్యాల,23డిసెంబర్,ప్రభాతవార్త:**

జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోనిఆక్స్‌ఫర్డ్‌పాఠశాల విద్యార్థులుశుక్రవారం పంటపొలాలను సంద ర్శిం చారు. వ్యవసాయ పనుల విధానం గురించి క్షేత్రస్థాయిలో పర్యటిం చి తెలుసుకున్నారు. శివారు గ్రామమైన వెంకటాపురంలో కూలీలతో కలిసి పొలా ల్లో నాట్లు వేశారు. రైతులు పంటను పండించడంలో అనుభ్విస్తున్న కష్టా న్ని ప్రత్యక్షంగా వీక్షించారు. దేశానికి రైతే వెన్నెముక అన్న సామెతలో అర్థాన్ని తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు వ్యవసాయం యొక్క ప్రాధాన్య తను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్‌నేత, శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్‌కుమార్;యాదయ్య, పాల్గొన్నారు.

## రైతుబంధు కోసం దరఖాస్తుల స్వీకరణ

**చిట్యాల:** డిసెంబర్ 2022వరకు ధరణి నూతన పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతుబందు కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గిరిబాబ సూచించారు. గతంలో రైతుబందు వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. నూతనంగా రైతుబందు పొందుటకై రైతులు దరఖాస్తుఫారం, భూమిపాస్‌బుక్కు, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్కు జీరాక్సు కాపీలతో మండల వ్యవసాయ అధికారి ధరకాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు



**నల్లగొండ అర్బన్,23డిసెంబర్,ప్రభాతవార్త:**

నల్లగొండ పట్టణంలోని టిఎన్‌జివో భవనంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ శాసన సభ్యులు కంచర్లభూపాల్‌రెడ్డి , మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలుతెలిపారు. టిఎన్‌జివోస్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు కె. దయాకర్‌రావు, జిల్లా కోశాధికారి మెడి జయరావుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాస్టర్స్ విచ్చేసి క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జివోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.శ్రవణ్‌కుమార్, కిరణ్ కుమార్, సిహెచ్ నరసింహాచారి, వెల్లంకి మాదవి, రమాదేవి, రమ్యసుద,గాద రామచంద్రయ్య, పాల్గొన్నారు.

## టెండర్లు పూర్తి చేసి వేతనాలు పెంచాలి




**నల్లగొ డ అర్బన్,23డిసెంబర్,ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్‌కేర్, శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్‌లకు కొత్త టెండర్లు పూర్తి చేసి వేతనాలు పెంచాలని ఏఐటియుసి మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనిన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్‌చేశారు. శుక్రవారం టెండర్లు ఓపెన్ చేయడంలో జాప్యానికి నిరసనగా జిల్లా కేంద్ర ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు. టెండర్ కాలపరిమితి ముగిసి 2సంవత్సరాలు దాటుతున్నా నేటికి కొత్త టెండర్లు పూర్తిచేయకుండా కాలయాపన చేయడం విచారకమన్నారు. దీనివల్ల కార్మికులుతీవ్రంగా నష్టపోతున్నారని జివె నెంబర్ 60 అమలు చేసి కొత్త వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆసుపత్రిలో టెండర్లు వెంటనే పూర్తి చేసి వేతనాలుపెంచకపోతే సమ్మె చేపడతామని అన్నారు. అదేవిదంగా కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ ప్రభుత్వ సెలవుల ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు యాదగిరి, దేవేందర్, ఎల్లమ్మ, పద్మ, సబిత, మౌలాబి, జయమ్మ, మల్లిక, విజయ,నాగమణి, పావని, ఇందిరా, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయంగా తిప్పర్తి-నకిరేకల్ రహదారి



**తిప్పర్తి,23డిసెంబర్,ప్రభాతవార్త:**

తిప్పర్తి నకిరేకల్ రహదారి గుంతలతో ప్రమాదకరంగా మారి ంది. రహదారిపై పడినగుంతలతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దగ్గరగా వచ్చేవరకు లోతైన గుంతలు కనిపించకపోవడంతో ద్విచక్రవాహనదారులు అందులో పడిపోతున్నారు. ఇటీవల ద్విచక్రవాహనదారులు గుంతలో పడి పలువురికి గాయాలు అయ్యాయి. ఆటోలు, కార్లు గుంతలో పడి ఇటీవల పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇదే రహదారిలో మర్రిగూడెం క్రాస్ రోడ్డుకు సమీపంలో లోతైనగుంత ఏర్పడింది. తిప్పర్తి నుంచి నకిరేకల్ వెళ్లే రహదారిలో పలు చోట్ల ఇదే పరిస్థితి. వాహనదారులుప్రమాదాల బారిన పడుతున్నా సంబందిత అధికారులు పట్టించుకున్నదాఖలాలు లేవు. రాత్రి సమయాలలో ఆ దారివెంట ప్రయాణం అంటే ప్రమాదంతో కూడుకున్నది. ఆ దారిలో వాహనంపై బయటికివెళ్లిన వారు క్షేమంగా ఇంటికి వచ్చేదాకా కుటుంబ సభ్యులు ఆందోళనకు గురిఅవుతున్నారు. కాగా కొంతమంది రైతులు గుంతలను పూడ్చి తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. అయిన ప్పటికి వర్షాలకు కొట్టుకు పోయి యదాస్థితికి చేరుకుంది. మండల పరిషత్ సర్వసభ్యసమావేశాలలోపలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు సభదృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికి పరిష్కారం కాకపోవ డంతో, పలుగ్రామాల ప్రజాప్రతినిధులు రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చూడాలని సంబందిత జిల్లా అధికారులను కోరుతున్నట్లు తెలిపారు.

## న్యూకిడ్స్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు



**పెద్దవూర, డిసెంబర్ 23 ప్రభాతవార్త:**

ఏస్తు క్రీస్తు జన్మదినం సందర్భంగా జరుపుకునే పండుగ ఎంతో పవిత్రమైనదని పాఠశాల కరస్పాండెంట్ రషీద్ అన్నారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికి రెండు వేల సంవత్సరాలు దాటిపోయిన ఆయనను కరుణారస మూర్తిగా, దయమూర్తిగా భావిస్తున్నారన్నారు. క్రైస్తవులు పవిత్రంగా జరుపుకునే పండుగ అన్నారు. ఈ కార యక్రమంలో ప్రిన్సిపాల్ సాయి శివం, ఖలీల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దవూర, డిసెంబర్ 23 ప్రభాతవార్త:**

కొత్తగా పాస్ పుస్తకాలు తేది డిసెంబర్ 2022 వరకు వచ్చిన వారు ఆన్‌లైన్ ధరణిలో డిఎస్ అయినవారు ఒక్కసారి కూడ రైతుబంధుకు ధరఖాస్తు చేసుకుని వారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ఏఓ సందీప్‌కుమార్ రైతులను కోరారు. ఈ సందర్భంగా ఇంతకు ముందు గడిచిన వానకాలంలో బ్యాంకు పాస్‌బుక్ జీరాక్స ఇచ్చి, రైతుబంధు వచ్చి ఉన్న రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు అన్నారు. కావాల్సిన పత్రాలు దరఖాస్తు ఫారం, భూమి పాస్‌బుక్, ఆధార్‌కార్డు జీరాక్స బ్యాంక్ పాస్‌బుక్ తీసుకవచ్చి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## స్వర్ణకారుల వర్క్‌షాప్‌లకు ఉచిత కరెంటు అందించాలి

**రామన్నపేట, డిసెంబరు23 ప్రభాతవార్త**

స్వర్ణకారుల వర్క్‌షాప్‌లకుప్రభుత్వం ఉచిత కరెంటు అందించాలని విశ్వబ్రాహ్మణ స్వర్ణకారసంఘం మండల అద్యక్షులు కన్నెకంటి వె ంకటేశ్వరాచారి డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘం ఆద్వర్యంలో స్థానిక విద్యుత్తు కార్యాలయం ఎడి,ఎఇ లకు వినతిపత్ర ం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ జువెలరి షాపుల మూలంగా చేతి వృత్తుల స్వర్ణకారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో స్వర్ణకారులు ముఖ్య భూమిక పోషించారని, ప్రత్యేక రాష్ట్రం సిద్దించినప్పటికీ ప్రభుత్వం స్వర్ణకారులకు ఎలాంటి ప్రయోజనాలు చేయలేదని విమర్శించారు. ప్రతి స్వర్ణకారులకు ఉచిత విద్యుత్తు,కనెక్షన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణకార సంఘం కార్యదర్శి చొల్లేటి పాండురంగాచారి, కార్యవర్గసభ్యులు చొల్లేటి చంద్రశేఖరాచారి, మండల స్వర్ణకార సంఘం సహాయ కార్యదర్శి శ్రీరామోజు నరసింహాచారి, సంఘం నాయకులు మారోజు రాఘవాచారి,చేపూరి వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వర్దంతి

**రామన్నపేట, డిసెంబరు23 ప్రభాతవార్త**

నకిరేకల్ నియోజకవర్గ రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టి ఆద్వర్యంలో మాజి ప్రదాని పి.వి నరసింహారావు 18వ వర్దంతి సందర్బంగా. పాత బస్టాండ్ ఆవరణలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మాజి ఎంపిటిసి సాల్వేరు అశోక్, రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ మాజి ప్రదాని పి.వి నరసింహరావు దేశాన్ని ఆర్దిక సంక్షోభం నుండి ప్రపంచ ఆర్దిక శక్తిగా అవతరించడానికి పునాదులు వేసిన మహామేధావి అఖండ భారతాన్ని ఏలిన తొలితెలుగుతేజం తెలంగాణ ముద్దుబిడ్డ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అద్యక్షులు మహమ్మద్ ఎజాస్, మండల ఎస్సి సెల్ అద్యక్షులు గురుకు శివ, మండల మైనార్టి సెల్ అద్యక్షులు మహమ్మద్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బంధుకు దరఖాస్తుల స్వీకరణ

**కేతేపల్లి,23డిసెంబర్,ప్రభాతవార్త:**

నూతనంగా భూపట్టా పాస్‌బుక్ పొందిన రైతులురైతు బంధు పొందేందుకు గాను ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రైతుబంధు పొందుతున్నవారు ధరఖాస్తు చేసుకునే అవసరంలేదని వారు పేర్కొన్నారు. ధరఖాస్తు చేసుకునే రైతులు మండల వ్యవసాయ శాఖ నుండి ధరకాస్తు ఫారం తీసుకోవాలని భూపట్టా పాస్‌బుక్కు, ఎంఆర్‌వో డిజిటల్ సంతకం అయిన డిఎస్ పేపర్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్కు సేవింగ్ ఖాతాజీరాక్స్‌లు ధరఖాస్తుతో పొందుపరిచి వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

## పోడు భూముల సమస్యలను పరిష్కరించాలి

### : సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా పట్టాదారు పాసు పుస్తకాలు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సీలింగ్, చెట్టు పట్టాలు, రాచకొండ ప్రాంతంలో సాగు చేసుకుంటున్న రైతులందరికీ కొత్త పాసు పుస్తకాలు ఇచ్చి రైతులకు న్యాయం చేయాలన్నారు. ఫారెస్టు అధికారులు రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, ధరణి, పోర్టర్‌లో ఉన్న పెండింగ్ భూ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పిఎన్ఎం రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, పొట్ట శంకరయ్య, సుర్వి నర్సింహా, కందుల లింగమ్మ, వీరమల్ల యాదయ్య, పొట్ట సత్యం, కురుమిద్దె కళమ్మ, పల్లె మల్లారెడ్డి, ముత్యాలు, అంజయ్య, యాదగిరి, నర్సింహా, ఇద్దయ్య, పెంటయ్య తదితరులున్నారు.

## కేసిఆర్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన ముంబై వలస కూలీల బ్రతుకులు

### : అందోజు శంకరాచారి

*చౌటుప్పల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



కతెలంగాణ వస్తే వలసలు ఉండవని చెప్పిన కేసిఆర్ మాటలను నమ్మి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ముంబై వలస కూలీల జీవితాలు ఛిద్రమౌతున్నాయని బిఎస్‌పి నియోజవకర్గ ఇంచార్జీ అందోజు శంకరాచారి, జిల్లా ఇంచార్జీ కొండమడుగు రాజులు ఆవేధన వ్యక్తం చేశారు. బిఎస్‌పి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ముంబైలో పర్యటించి అక్కడి వలస కార్మికులు పడుతున్న అవస్థలను వారి సమస్యలను తెలుసుకున్నారు. శుక్రవారం ఆయన చౌటుప్పల్‌లో విలేకర్లతో మాట్లాతడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి ముంబైకి సుమారుగా 5 లక్షల మంది వలస కూలీలుగా వెళ్లారన్నారు. ఒక్క మునుగోడు నియోజవకర్గం నుంచి సుమారుగా 20 వేల మంది ముంబై కి వెళ్లి జీవిస్తున్నా రన్నారు. తెలంగాణ ఉద్యమంలో వలస కూలీలు 180 సంఘాలుగా ఏర్పడి 280 కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఉద్యమం నుంచి నేటి వరకు ఏ రాజకీయ నాయకుడు తమ గోడు వినలేదని కార్మికులు తమతో ఆవేధన వెలుబుచ్చారన్నారు. కేవలం ఎన్నికల సమయంలో ఓట్లేసే యంత్రాలుగా మమ్మల్ని వాడుకుంటున్నాన్నారు. వలస కార్మికుల పిల్లలకు స్థానికత మీద వచ్చే విధంగా లోకల్, నాన్ లోకల్ సర్టిపికేట్లను మంజూరు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలన్నీంటిని వలస కార్మికులకు వర్తింప జేయాలన్నారు. మునుగోడు నియొజకవర్గం నుంచి వలస కార్మికులను తిరిగి రప్పించుకని ఇక్కడి పరిశ్రమల్లో ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. లేని పక్షంలో వారికి వలస బంధు పథకాన్ని అందించాలన్నారు. గతంలో నార ్కట్‌పల్లి నుంచి ముంబైకి రపతి రోజు నడిచిన బస్సులను వెంటనే పునరుద్దరించాలన్నారు. వలస కార్మికుల సౌకర్యార్థం ప్రతి రోజు నడుస్తున్న విశాఖా ఎక్స్‌ప్రెస్ రైలును భువనగిరిలో ఆపాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మునుగోడు ప్రజల ఆవేదనను స్థానిక ఎమ్మెల్యే సిఎం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బుట్ట శివ, కోశాధికారి కత్తుల పరమేష్, మహిళా కన్వీనర్ పద్మ యాదవ్, మస్కు నర్సింహా, దోనూరి కృష్ణారెడ్డి, గిరి నర్సింహా, కాకుమాను సత్యనారాయణ, గడ్డం కృష్ణ, కత్తుల నరసింహా, మహేష్, రాజు, నగేష్ తదితరులున్నారు.

# కెసిఆర్ కుటుంబ పాలన అంతం చేయాలి

*బొమ్మలరామారం, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*

కెసిఆర్ కుటుంబ పాలన అంతం చేయాలని బిజెపి ఆలేరు నియోజకవర్గ నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి తెలంగాణ ప్రజలకు రాబోయే తరాలకు అప్పు ప్రతీ తలపై పెడుతున్నాడన్నారు. తెలంగాణ కోసం ఏనాడు పోరాడలేదని, రాజ్యం కోసమే ఆయన పోరాడాడని అన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పెడుతున్న సంగతి ఆయనకు తెలియదని, తెలంగాణ కోసం పోరాడుతున్నా అనిగ గొప్పలు చెప్పుకునే కెసిఆర్ తెలంగాణ కోసం పోరాటం చేసిన ప్రతీ ఒక్కరిని అనగతొక్కాడని అన్నారు. దానికి నిదర్శనమే ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు, తెలంగాణ కోసం పోరాడిన కవులు, కళాకారులు వీరికి ఎక్కడ న్యాయం జరిగిందని ప్రశ్నించారు. జాతీయ పార్టీ పెట్టి ఏవో గొప్పలు చేస్తున్నామని చెప్పుకునే నాయకుడు కేసిఆర్ అని, తెలంగాణలో నడిచిన సెంటిమెంట్ కేంద్రంలో నడవదని ఆయన ఎద్దేవా చేశారు. బిజెపి పార్టీ డీల్లీ నుండి కన్యాకుమారి వరకు ఒకే పాలన అందిస్తుందని, దేశం కోసం, ధర్మం కోసం ప్రధాన మంత్రి నరేంద్రమోడి, హోంమినిస్టర్ అమిత్‌షా ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఒక్క మాటతో అనుబాంబులు రష్యా ఉక్రేయిన్‌పై వెయ్యకుండా ఆపిన ఘనత నరేంద్రమోడిదని, అమెరికా సైతం ఇండియా బయపడే స్థాయి వచ్చిందని అది కేవలం నరేంద్రమోడికే సాధమైందన్నారు. పార్టీలో బిజెపి నాయకత్వానికి ప్రతీ ఒక్కరం పనిచేస్తామని, బిజెపి పార్టీలో నాయకులకు కాకుండా పార్టీకే బలముంటుందని, పార్టీ ఆలేరు నియోజకవర్గంలో టికెట్టు ఎవ్వరికి కేటాయించినా వారిని కష్టపడి గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, బిజెపి మండల పార్టీ కార్యాదర్శి చీర గణేష్, ఆలేరు నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు వేముల నరేష్, బిజెపి మండల పార్టీ సీనియర్ నాయకులు రంగా రాముగౌడ్, రవిశంకర్, యువమోర్చ మండల అధ్యక్షులు తుముకుంట గణేష్, సీనియర్ నాయకులు తిరుమల కృష్ణాగౌడ్, బుడిద రాజు గౌడ్, బైరగోని మహేష్ గౌడ్, గుంటి నర్సింహ యాదవ్, యాదగిరి, మురారి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చూడాలి

*భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*



గ్రామ పంచాయతీల్లో శ్యాటినేషన్, నర్సరీ, నీటి సరఫరా, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చూడాలని జెడ్పి సీఈఓ సిహెచ్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం క్లస్టర్‌లెవల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్త్రీ మరియు పురుషుల మరుగుదొడ్లు మరియు కమ్యూనిటీ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. డిపిఆర్‌ఓ ఎం.ఉపెందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధిహామి పథకంలో ప్రతీ ఒక్కరికి పని కల్పించాలని సూచించారు. అదనపు డిఆర్‌డిఓ టి.నాగిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో నర్సరీ మరియు టికెపి పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌పిఓ యాదగిరి, ఎంపిడిఓ జి.నరేందర్‌రెడ్డి, ఎంపిఓ అనురాధ, ఏపిఓ బాలస్వామి, ఈసి ముబాసిర్, ప్లాంటేషన్ మేనేజర్ ఇనాయత్‌అలీ, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో పివి జన్మదిన వేడుకలు

*భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మాజి ప్రధాని పివి నర్సింహారావు వర్ధంతిని నిర్వహించారు. ఈ సమావేశానికి బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు ఆకారం రమేష్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా పోచంపల్లి రమణారవు, విశిష్ట అథితులుగా చందుపట్ల వెంకటేశ్వర్‌రావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు శ్రీ రాంమూర్తి, కృష్ణమూర్తి, పాలం రామకృష్ణ, కాచరాజు జయప్రకాష్ రావు, బాలేశ్వర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనగిరిలో ఏదైనా చౌరస్తా వద్ద పివి నర్సింహారావు విగ్రహ ఆవిష్కరణ చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు.

## ఇంచార్జ్ అధికారితో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

*వలిగొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*




మండలంలోని లోతుకుంట మోడల్ స్కూల్‌లో 14 మంది విద్యార్థినీలు అస్వస్తతకు గురికాగా శుక్రవారం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ ఆధ్వర్యంలో లోతుకుంట మోడల్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగులతో కూడిన అన్నం తిని విద్యార్థినీలు తీవ్ర అస్వస్థతకు గురైనారని అన్నారు. పురుగులతో కూడిన అన్నం వండిపెడుతున్నారని వార్డెన్ మీనా, స్పెషల్ ఆఫీసర్ భవాణీలకు చెప్పినా వినకుండా నీళ్లతో కూడిన చారు. పురుగులతో కూడిన అన్నాన్ని పెడుతున్నారని, దీనితో కడుపునొప్పితో వాంతులు, జ్వరంతో బాధపడ్డారని అన్నారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే 15 క్వింటాళ్ల బియ్యం పురుగులతో కూడుకున్నది రావడంతో అధికారులకు చెప్పినా పట్టించుకోలేదన్నారు. రాత్రి సమయంలో వార్డెన్‌లుగాని, ఏఎన్ఎంలుగాని ఉండకపోవడంతో విద్యార్థీనీలు కలతచెందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, మేడి జలందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి

*భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*

మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి నిర్వహించారు. శుక్రవారం ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ మాట్లాడుతూ ఎస్సి రిజర్వేషన్‌ల వర్గీకరణ చట్టబద్దత కల్పించే విశయంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్యంపై మహాధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఎస్సి వర్గీకరణకై ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో 28 సంవత్సరాలుగా ఉద్యమం జరుగుతున్నా ఇన్ని పార్టీలు మద్దతు తెలిపినా గద్దెనెక్కి కూర్చున్న కేంద్రప్రభుత్వం వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ నల్ల చంద్రస్వామి, మంద శంకర్ మాదిగ, దుబ్బ రామకృష్ణ, ఇటుకల దేవేందర్, దుబ్బ దానయ్య, తాటికాయల మహేందర్, కొల్లూరి హరీష్, నల్ల బాల్‌రాజ్, మైలారం రామకృష్ణ, గూడూరు సర్పంచ్ యాకరి నర్సింగ్‌రావు, కొమ్మన బాల్‌నర్సింహ, గోపాల్‌దాస్ యాదగిరి, కూరెళ్ల శ్రీరాములు, మైలారం గణేష్, బోయ లింగస్వామి, కొంగరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



# హాలియా మున్సిపాలిటీ సమావేశం

**- గైర్హాజర్ అయిన మున్సిపాలిటీ అధికార పార్టీ కౌన్సిలర్లు**

**- బైకాట్ చేసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు**

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 23:*





హాలియా మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం శుక్రవారం మున్సిపాల్ చైర్‌ఫర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య అధ్యక్షతన నిర్వహించగా కమీషనర్ , మున్సిపాల్ చైర్‌పరసన్ ఏకపక్షంగా వ్యవహారిస్తూ ప్రజలకు ఉపయోగపడని పనులను ఏజెండాలో చేర్చారని నిరసిస్తూ అదికార పార్టీకి చెందిన బీఅర్‌ఎస్ పార్టీ కౌన్సిలర్లు సమావేశానికి గైర్హాజర్ కాగా సమావేవానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్లు ఏకపక్ష నిర్ణయాలతో బీఅర్‌ఎస్ పార్టీ కౌన్సిలర్ల వార్డలలో మాత్రమే పనులు చేస్తూ నిధులు కేటాయిస్తున్నారని సమావేశం నుంచి బైకాట్ చేసి వెళ్లారు. ఈసంద ర్భంగా కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల వార్డులలో నిధులు ఎందుకు కేటాయించడం లేదు అని కమీషఫనర్, చైర్‌పర్సన్‌ను ప్రశించినా సమాదానం లేదని, మున్సిపాలిటీ నిధులను దుర్వినియోం చేస్తున్నారని, అరోపించారు. భగీరథ నీళ్ల/ మున్సిపాలిటీలో సక్రమంగా సరఫరా కావడం ఏదని, రెండవ వారుడలో లక్ష లీటర్ల కెపాసిటీ వాటర్ ట్యాంక్ నేటికి ఉప యోగంలోకి తీసుకురాలేకపోయారని, వాహనాల రిపేర్, హరిత హారం అని లక్షల బిల్లులను కాంట్రాక్టర్లతో కుమ్మక్కై మున్సిపాలిటీ నిధులు దుర్వి నియోగం చేస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి సొంత అవ సరాలకు ఉప యోగపడే పనులను మాత్రమే చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య మాట్లాడుతూ సమావేశానికి సంబంధించిన సమాచారం సభ్యులందరికి తెలియపరిచామని, సభ్యులు సూచించిన సమస్యలనే ఏజెండాలో పొందు పరిచామని ఎవరి సొంత ప్రయోజనాలకు కాదని, ప్రజా సమస్యలను పరిష్కరించడానికే మున్సిపాలిటీ కృషి చేస్తుందన్నారు. సమావేశంలో కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కౌన్సిలర్లు యడవలిన అనుపమనరేందర్‌రెడ్డి, గౌని సుధారాణి రాజ రమేష్ యాదవ్, పిల్లి చంద్రకళ, అంజనేయులు, తక్కెళ్లపల్లి ఎల్లమ్మ, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గిరిజన విద్యార్థులకు అందని నాణ్యమైన భోజనంః ఎస్‌ఎఫ్‌ఐ

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 23:*

వసతి గృహాల్లోని గిరిజన విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి కోరే రమేష్ అన్నారు. శుక్రవారం హాలియాలోని ఎస్‌ఎమ్‌హెచ్ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యను తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన భోజనం నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అధిక నిధులు కేటాయించి గిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలని చూస్తుంటే కలెక్టర్ కార్యాలయంలో ఏవో గత నాలుగు నెలలుగా గిరిజన అశ్రమ పాఠశాలలకు గిరిజన వసతి గృహాలకు వచ్చే బడ్జెట్ నిధులను విడుదల చేయకుండా, మెను ప్రకారం భోజనం అందడం లేదన్నారు. అర్థిక నిర్వహణ పెరిగి హాస్టళ్ల నిర్వహణ జిల్లాలో సజావుగా సాగడం ఏదని తక్షణమే డైట్ బడ్జెట్



రిలీజ్ చేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్య మాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివజిన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్, అలేటి మధు, నవీన్, హరికృష్ణ, సతీష్‌నాయక్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనలకు వెంటనే డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 23:*

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 8 సంవత్సరాలు అవుతున్నా ఇప్పటి వరకు గిరిజనులకు డబుల్ బెడ్ రూం ఇవ్వలేదని తక్షణమే గిరిజనులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని తెలంగాన గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం అనుముల మండలం ఈశ్వర్‌నగర్‌లో తెలంగాణ గిరిజన కమిటీ అధ్వర్యంలో గిరిజన ప్రజల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఈసందర్భంగా కేసీఅర్‌కు ఓటు వేసి గెలిపిస్తే డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తానని చెప్పి నేటికి ఎనిమిది సంవత్సరాలు అవుతున్నా ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదన్నారు. అదే విధంగా



హాలియా నుంచి పెద్దవూర వరకు పోయే బైపాస్ రోడ్డు ఈశ్వర్‌నగర్ వద్ద ఇరు వైపులా స్పీడ్ బ్రేకులు వేయించాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రమావత్ సురేష్‌నాయక్, కొర్ర రాజునాయక్, రమావత్ రాము నాయక్, సునీత, పావని, నాగునాయక్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# ధర్మోజిగూడెంలో 'దివీస్' ఉచిత మెగా వైద్య శిబిరం

*చౌటుప్పల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

చౌటుప్పల్ ప్రాంత ప్రజలకు దివీస్ యాజమాన్యం అందిస్తున్న ఉచిత మెగా వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ధర్మోజిగూడెం సర్పంచు లావణ్య అన్నారు. ధర్మోజిగూడెంలో దివీస్ యాజమాన్యం, తంగడపల్లి పిహెచ్‌సి సమన్వయంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాడు అభినందనీయమన్నారు. గ్రామ ప్రజల పక్షాన యాజ మాన్యంకు కృతజ ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో డా॥ అశ్విన్‌కుమార్ వైద్యుల బృందం బిపి, షుగర్, ఇతర వ్యాధులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా సమకూర్చిన మందులను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు రామకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, వార్డు సభ్యులు, మాజీ సర్పంచు బద్రి లింగయ్య, దివీస్ సిఎస్‌ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకట రాజు, ఎస్.సాయికృష్ణ, సిహెచ్‌ఓ చంద్రశేఖర్, హెచ్‌ఇఓ సత్యనారాయణ, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులున్నారు.



# కొనసాగుతున్న అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మేకల తిరుపతయ్య-రమణమ్మల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, ప్రదాన కార్యదర్శి చింతల సాయిలు, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, వెంకట్ ఒడ్డి, ముత్యాల ప్రబాకర్‌రెడ్డి, పెద్దగోని రమేష్, మెండె మల్లేశం, తాడూరి పరమేష్, ఉప్పు ఆంజనేయులు, మలిగె శ్రీను, జెల్లా మురళి, సాగ్రమాట్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మెండె మల్లేశం, బోరెం దయాకర్‌రెడ్డి, బొంగు జంగయ్య, దొడ్డి గణేష్, గంట నాగరాజు తదితరులున్నారు.

# క్రిష్టియన్లకు నూతన వస్త్రాల పంపిణీ

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాక చర్చ్‌లో క్రిస్టియన్‌లకు శుక్రవారం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిటిసి మర్రి వసంత, సర్పంచులు సామల భాస్కర్, సికిలమెట్ల శ్రీహరి, కురుమిద్దె కళమ్మ, మైల యాదవరెడ్డి, ఉప సర్పంచు, పాస్టర్లు తదితరులున్నారు.

# సివిల్ సప్లై హమాలీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

**: గోద శ్రీరాములు**

*చౌటుప్పల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*




సివిల్ సప్లై హామాలీల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. పెంచిన కూలీ రేట్ల ఒప్పంద జిఓను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆద్వర్యంలో సివిల్ సప్లై హామాలీ యూనియన్ ఆధ్వర్యంలో హామాలీ కార్మికులు స్థానిక ఐఎంజి పాయింట్ వద్ద చేపట్టిన నివదిక సమ్మె దీక్షలు శుక్రవారం నాటికి 10వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేంత వరకు ప్రభుత్వంపై అంచెల వారిగా ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామన్నారు. 14 రకాల నిత్యవసర సరుకులను అందజేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టవంతం చేయాలని, సొంత గోదాంలను నిర్మాచాలని, మంచినీటి, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు కట్టించాలని, యూనిఫాం టైలరింగ్ చార్జీలు రూ.1500లకు పెంచాలని డిమాండ్ చేశారు. పెంచిన రేట్లను వెంటనే అమలు చేస్తూ జిఓను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, హామాలీలు బోదుల యాదయ్య, కాసోజు వెంకటయ్య, కొక్కు సైదులు, బోదుల లింగస్వామి, శ్రీకాంత్, శంకరయ్య, ఎండి.అబ్బాస్, మహేష్, కొరగోని ఈశ్వర్, ఇరిగి సంజీవ, పాపగల్ల లింగస్వామి, కొరగోని స్వామి, శ్రీకాంత్, ఎర్ర ధనమ్మ, టి.రాములు, దాసరి యాదయ్య తదితరులున్నారు.

# ఇంటి బంధు పథకం ప్రవేశపెట్టాలని

## ఎంసిపిఐయూ అధ్వర్యంలో వినతి

*మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 23 ప్రభాతవార్త*

ఇండ్లు లేని పేదలు సొంత ఇండ్లు నిర్మించుకునేలా ఇంటి బంధు పథకం ప్రవేశపెట్టి రూ.10లక్షల నగదుసాయం అందించాలని ఎంసిపిఐయూ జిల్లా కార్యదర్శి వసుకుల మట్టయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక అర్డీఓ కార్యాలయంలో అధికారి రాధకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి స్వంత స్థలాలు లేని వారికి 120 గజాల ప్రభుత్వ స్థలం ఇవ్వాలని కోరారు. అదే విధంగా ఇంటి నిర్మాణానికి నిర్మాణబంధు రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. ఈ



కార్యక్రమంలో నాయకులు సైదమ్మ,కాశి,గోపి,మోహన్‌నాయక్,వెంకన్న, జ్యోతి, గురవయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

---

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

*మిర్యాలగూడ అర్బన్,డిసెంబర్ 23 ప్రభాతవార్త*

సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయకార్యదర్శి కుర్రా సైదానాయక్ అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కమిటి అధ్యయన యాత్రలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో గిరిజన హాస్టల్ విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమశాఖ నిధులతో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఏక నిధుల కోత



విధించడంతో మెను ప్రకారం భోజనం అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటి సభ్యులు జగన్‌నాయక్, మండల కార్యదర్శి వీరన్న, ఉపేందర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

---

# డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు

### మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

*మిర్యాలగూడ రూరల్,డిసెంబర్ 23 ప్రభాతవార్త*

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద అంతర్గత డ్రైనేజీ, ఇతర నిర్మాణాలు చేపట్టి మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక అర్డీఓ కార్యాలయంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద పెండింగ్ పనులపై మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, హౌసింగ్ పిడి రాజ్‌కుమార్, అర్డీఓ చెన్నయ్యతో కలిసి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూమ్‌లు నిర్మించిన ప్రాంతాల్లో పెండింగ్ పనులకు నిధులు మంజూరయ్యాయని, పనులు పూర్తి అనంతరం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదరక్శంగా చేపట్టాలని అధికారులను



అదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, ఎంపిపి బాలాజీనాయక్, వైస్‌ఎంపిపి అమరావతి సైదులు, మండల సర్పంచులఫోరం అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, అర్‌అండ్‌బి డిఈ గణేష్, తహాశీలార్ధ్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను విద్యార్థులకు ఇవ్వాలి

### -టిఎంఅర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్‌మాదిగ

*మిర్యాలగూడ అర్బన్,డిసెంబర్ 23 ప్రభాతవార్త*

కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేస్తున్న బిజెపి ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ రద్దు చేయడంతో పేద విద్యార్థులను చదువుకు దూరం చేయడమేనని టిఎంఅర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గ ముఖ్యకార్యకర్త సమావేశంలో అయన మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ పాఠశాలలో కోట్లాది మంది అణగారిన, పేద వర్గాల విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు గతంలో ప్రీమెట్రిక్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చేదని, ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపి రద్దు చేయడం పార్టీ కుట్రలు అన్యాయమన్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను ఇవ్వాలని, లేని పక్షంలో బిజెపిని అడ్డుకొని



వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ది చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎంఅర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కత్తుల తులసీదాస్, దైద రవి, రవీందర్, నియోజకవర్గ ఇంచార్జ్ రామాంజి సైదులు, పరంగి రంజిత్, అదిమల్ల నగేష్, వెంకన్న, సత్యంపాల్, మీసాల సైదులు, గూడూరు లక్ష్మయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

---

## రెవిన్యూ ఉద్యోగి మల్లయ్య మృతి

*త్రిపురారం, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

మండల తహాశీల్దార్ కార్యాలయంలో అఫీస్‌సబాడెంట్‌గా పనిచేస్తున్న కలకొండ మల్లయ్య(40) గురువారం రాత్రి అయన స్వగ్రామం బొర్రాయిపాలెంలో గుండెపోటుతో మృతి చెందాడు. మృతదేహాన్ని తహాశీల్దార్ కెసి ప్రమీల సందర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.20వేల అర్ధిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రభుత్వపరంగా మృతుని కుటుంబానికి వచ్చే అన్ని సదుపాయాలను అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమె వెంట దామరచర్ల ఇంచార్జ్ తహాశీల్దార్ సాగర్, కార్యాలయ సిబ్బంది నాగమణి, చంద్రశేఖర్, స్వామి, నాగయ్య, గుర్వయ్యలున్నారు. మృతునికి భార్య, ముగ్గురు



కుమారులున్నారు. అదే విధంగా మల్లయ్య మృతదేహాన్ని సందర్శించిన టిఅర్‌ఎస్ జిల్లా నాయకులు మర్ల చంద్రారెడ్డి , దూళిపాల రామచంద్రయ్యతో పాటు పలువురు నాయకులు అయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

---

## అప్రమత్తతే టిబి వ్యాధి నిర్మూలనకు మెరుగైన పరిష్కారం

*చింతలపాలెం డిసెంబర్ 23 ప్రభాతవార్త*



అప్రమత్తతే టి.బి వ్యాధి నిర్మూలనకు మెరుగైన పరిష్కారమని వైద్యాధికారి ప్రేమ్‌సింగ్ అన్నారు. శుక్రవారం ఎస్ ఎంసి సర్వేలో భాగంగా రేబల్లె గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింత్రియాల గ్రామంలో 430 ఇళ్లలో 1476 మందిని పరిశీలించి 26 మందికి తెమడ పరీక్షలు కోదాడ ప్రభుత్వ ఆస్పత్రిలోని ట్రూనాట్ ల్యాబ్ నందు పరీక్షించగా ఒకరికి టి.బి నిర్ధారణ అయినట్లు తెలిపారు. అతనికి ఆరు నెలలు మందులను అందించి పోషకాహారం కోసం నెలకు రూ.500లను అందిస్తామన్నారు. గ్రామాలలో టిబి వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో కృష్ణయ్య, హెల్త్ సూపర్‌వైజర్ రాజకుమార్, టిబి సూపర్‌వైజర్ రాములు, సూర్యపేట డిఎంహెచ్‌వో టాచలం, ఏఎన్‌ఎంలు, ఆశకార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*చింతలపాలెం డిసెంబర్ 23 ప్రభాతవార్త*



ఎన్నో ఏళ్లుగా సహకార సంఘం అధ్యక్షులు, సిబ్బంది ఎదురు చూస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకు వేతన సవరణ చేస్తూ జివో.నెం.44ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సందర్భంగా శుక్రవారం దొండపాడుప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంనందు ఆ సంఘ అధ్యక్షుడు కలగట్ల కోటిరెడ్డి ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వేతన సవరణ జివో జారీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు మల్లయ్య, కొండారెడ్డి, నారాయణమ్మ, గోవిందరెడ్డి, సిబ్బంది రమేష్, విజయ్, అశోక్, నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం



*మట్టంపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మి నరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలోపాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండనవీన్,అర్చకులు రామాచార్యులు, బదరీ నారాయణ చార్యులు ,లక్ష్మినర్సింహమూర్తి,ఆంజనేయాచార్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నార్గు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



*నల్లగొండ టౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

ఆయా స్వచ్ఛంధ సంస్థలు, వ్యక్తులు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చందనపల్లిలో గుడ్ సమారాటిన్ డయాగ్నటిక్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్‌కు ప్రతి సంవత్సరం గుడ్ సమారిటన్ వారు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ తీగల జాన్‌శాస్త్రి, టి మార్టిన్ లూథర్ శాస్త్రి, గాదె రామ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, డానియల్, రాజ్‌కుమార్, కరుణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు పివి నర్సింహారావు



*నల్లగొండ టౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

దేశంలో ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు, మాజీ ప్రధాని పివి నర్సింహారావు అని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రధాని పివి నర్సింహారావు 18వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పివి నర్సింహారావు ప్రధానమంత్రిగా పనిచేసిన కాలంలో దేశం ఆర్థికంగా ముందుకు సాగిందన్నారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, కనగల్ జడ్పీటీసీ చిట్ల వెంకటేశం, టిఆర్‌ఎస్ నాయకులు దుబ్బా అశోక్, యామా దయాకర్, ఐతగోని స్వామిగౌడ్, మందడి మధుసూదన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, హరికృష్ణ, ఇంద్రసేనారెడ్డి, మునసా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పంపిణీ

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం దేహదారుఢ్య పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఉమ్మడి జిల్లా ప్రజలకు సేవ చేయడానికి ట్రస్టు ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ నాయకులు దుబ్బ అశోక్ సుందర్, గోపాల్‌రెడ్డి, స్వామిగౌడ్, యామా దయాకర్, మందడి మధుసూదన్‌రెడ్డి, హరికృష్ణ, నూనె రవీందర్, చిలకరాజు శ్రీనివాస్, బషీరుద్దీన్, హన్ను, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు




*మర్రిగూడ, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

మండల పరిధిలోని తిరుగండ్లపల్లి గ్రామ శివారులో శుక్రవారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొండూరు పంచాయితీ పరిధిలోని తూర్పు తండాకు చెందిన జర్పుల సుధాకర్, భూమికలు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా తిరుగండ్లపల్లి నుండి వస్తున్న కారు ఎదురుగా ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సుధాకర్, భూమికలు తీవ్రంగా గాయపడంతో మాల్‌లోని వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. స ంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసుకుని ఎస్ఐ సైదబాబు ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మహా పడిపూజ



*మర్రిగూడ,డిసెంబర్ 23 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో శుక్రవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని గురుస్వామి శ్రీరామ్ ఆధ్వర్యంలో ఘనంగా భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు, నిర్వహించి హోమాలు చేపట్టారు. అనంతరం అవ్వారి యాదయ్య ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దీక్షాపరులకు భిక్షను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు సిలివేరు వెంకటేష్, పెండ్యాల వెంకటేష్, బండి కిషోర్, సిలివేరు శ్రీను, జగదీశ్వర్, అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## చైర్మన్ దంటు జగదీశ్వర్‌ను సన్మానించిన కర్ణాటక జెడిఏ రాజశ్రీ

*మర్రిగూడ, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్‌ను కర్ణాటక అగ్రికల్చర్ ప్రొడక్షన్ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ రాజశ్రీ శుక్రవారం ఘనంగా సన్మానించారు. మాల్ మార్కెట్ యార్డులో రైతులకు మెరుగైన సేవలందిస్తున్నందుకు గాను తమ రికార్డులను పరిశీలించి కర్ణాటక రాష్ట్రంలో ప్రత్యేక అభినందనలు తెలుపుతూ సన్మానించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మర్రిగూడ టిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు వనపర్తి వెంకటయ్య, మెరుగు మురళి తదితరులు ఉన్నారు.

## క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట: ఎంపిపి

*నాంపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలు, మతాల పండుగలకు సమాన ప్రాధాన్యతనిస్తుందని, క్రైస్తవుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఎంపిపి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులకు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదలు కూడా క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకునేలా కొత్త దుస్తులు అందిస్తున్నామని, అన్ని మతాల వారు తమ తమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలన్నదే ప్రభుత్వ అభిమతమన్నారు. అందరి అభ్యున్నతిని కాంక్షిస్తూ అన్ని మతాలను ఐక్యం

## క్రిస్మస్ దుస్తుల పంపిణీ

*త్రిపురారం,డిసెంబర్ 23 ప్రభాతవార్త*



క్రైస్తవులకు పవిత్రమైన కిస్మస్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు అందించే ఉచిత దుస్తుల పంపిణీని శుక్రవారం తహశీల్దార్ కెసి ప్రమీల ఫాస్టర్లకు అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మండలంలోని వివిధ ప్రార్థనమందిరాలో పనిచేసే ఫాస్టర్ల సమక్షంలో 160 ఉచిత దుస్తుల కిట్లను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్‌పిటిసి భారతి, టిఅర్‌ఎస్ జిల్లా నాయకులు మర్ల చంద్రారెడ్డి, ఫాస్టర్లు ధానియల్, లూకాస్, శంకర్‌నాయక్, లచి చ్రాం, సామేల్, రాంకోటి, పౌల్ పాల్గొన్నారు.

## మత్స్య సంఘం అధ్యక్షుడిగా



## సింగం ముత్తయ్య

*త్రిపురారం, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి మత్స్యపారిశ్రామిక సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మత్స్యశాఖల ఎన్నికల అధికారి షణ్ముకాచారి సమక్షంలో సంఘం కార్యాలయంలో ఏకగ్రీవంగా నిరవ్వహించారు. సంఘం అధ్యక్షులుగా సింగం ముత్తయ్య, ఉపాధ్యక్షులుగా అంబటి లక్ష్మినారాయణ, కార్యదర్శిగా అంబటి సైదులు, డైరెక్టర్లుగా అంజనేయులు, అపవ్వయ్య, శ్రీరాములు, మారయ్య, గణేష్, దుర్గయ్యలను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ఎంపిటిసి రాము, చందనబోయిన లక్ష్మయ్య, అంబటి సోమయ్యలు అభినందించారు.



## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

*మర్రిగూడ, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

మండలంలోని దామెరభీమనపల్లి, కమ్మగూడ గ్రామాలకు చెందిన మిడిపల్లి మమతకు రూ. 12 వేలు, బిక్కు నాయక్‌కు లక్ష రూపాయలు, కొయ్య అర్మోజుకు లక్ష రూపాయలు, శ్రీనునాయక్‌కు లక్ష రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి పథక చెక్కులను శు క్రవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేదలందరినీ ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం



చేస్తూ సోదరభావంతో మెలిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీటీసి ఏవిరెడ్డి, తహసీల్దార్ ఎల్‌బి శాస్త్రి, విష్ణు, సపావత్ సర్దార్, కర్నె యాదయ్య, అన్నెపాక కిరణ్, మత పెద్దలు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# బిజెపి రైతు వ్యతిరేక ప్రభుత్వం

నల్లగొండ టౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

కేంద్రంలోని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని, ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు నిర్మించుకున్న పంట ఆరబోత కల్లాలపై కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌లు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామపంచాయితీలకు విడుదల చేయకుండా, ఉపాధి హామీ ద్వారా రైతు కల్లాలకు ఉపయోగించిన నిధులను వెనక్కి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ వివక్షతకు నిరసనగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో వారు పాల్గొని మాట్లాడారు. రైతులకు అనేక విధాలుగా ఉపయోగపడే ఈ కల్లాల నిర్మాణాన్ని కావాలనే కేంద్ర ప్రభుత్వం రాద్ధాంతం చేస్తుందన్నారు. ఇంత మంచి కార్యక్రమం కోసం రైతులకు తెలంగాణ ప్రభుత్వం చేసిన సహాయాన్ని ఉపాధి హామీ నిధుల మళ్లింపు అంటూ దుష్ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ కార్యక్రమాలకు అనుసంధానం చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పదులసార్లు విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై అనుసరిస్తున్న కక్షపూరిత వైఖరిని విడనాడాలని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్షపూరిత వైఖరితో కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఉపాధి హామీ పథకం కింద రైతులు నిర్మించుకున్న వ్యవసాయ కల్లాల నిర్మాణానికి ఖర్చు అయిన రూ. 151 కోట్లను తిరిగి చెల్లించాలని రాష్ట్రానికి నోటీసులు ఇవ్వడం, తెలంగాణ రైతులు నిర్మించుకున్న పంట ఆరబోత కల్లాలపై కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో టైకార్ చైర్మన్ రా వందర్‌నాయక్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, భాస్కర్‌రావు, నోముల భగత్, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు బాలరాజు యాదవ్, మందడి సైదిరెడ్డి, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# రైతుబంధుకు ధరఖాస్తులు చేసుకోవాలి

మునుగోడు, డిసెంబర్ 23 ప్రభాతవార్త

2022-23 యాసంగి రైతుబంధుకు అర్హులైన రైతులు ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి సుధగాని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. 2022 డిసెంబర్ 20 నాటికి కొత్త పాస్ పుస్తకాలు వచ్చి ఆన్‌లైన్ ధరణిలో డిఎస్ అయిన రైతులు ఒక్కసారి కూడా రైతుబంధుకు ధరఖాస్తు చేసుకోని వారు ఈ పథకానికి ధరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ధరఖాస్తుతో పాటు భూమి పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు. బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులను ఆయా గ్రామాల ఏఈవోలకు అందజేయాలని కోరారు. వివరాలకు రైతులు ఏఈవోలను సంప్రదించాలన్నారు.

# క్రీడలతోనే శారీరక దృఢత్వం

మునుగోడు, డిసెంబర్ 23 ప్రభాతవార్త



క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం, మేధస్సు పెంపొందుతుందని సర్పంచ్ జెనిగల మహేశ్వరి సైదులు అన్నారు. శుక్రవారం మండలంలోని చొల్లేడు గ్రామంలో గ్రామ యువకులకు క్రికెట్, వాలీబాల్, షటిల్ కిట్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక ధారుడ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. పూర్వకాలంలో గ్రామీణ క్రీడలు అనేకం ఉండేవని, నేడు అవి కనుమరుగు అవుతున్నాయన్నారు. ఆటలపై విద్యార్థులకు శ్రద్ధ ఉండడంతో లేదన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లయ్ కార్మికుల సమస్యలపై తక్షణమే ప్రభుత్వం స్పందించాలి

కోదాడ టౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయ్ హమాలీలు తమ సమస్యలను పరిష్కరించాలని, పెంచిన రేట్ల జీవోను తక్షణమే విడుదల చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలను ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 నుండి విధులను బహిష్కరించి సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ ఒప్పందం చేసుకున్న జీవో తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తూ కార్మికుల పొట్టగొట్టడం కోసం ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు. సివిల్ సప్లయ్ కమీషన్ అధికారులు చేసినటువంటి ఒప్పందాన్ని అమలు చేయడంలో సంవత్సర కాలంగా కాలయాపన చేస్తూ నేటి వరకు కూడా జీవోను విడుదల చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వ దివాళాకోరు తనానికి నిదర్శనమన్నారు. తక్షణమే జీవోను విడుదల చేయాలని లేని యెడల రానున్న రోజుల్లో సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు వంగూరి శ్యాంసుందర్, కొండలు, బొబ్బిలి, శ్రీనివాస్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.




# రైతుబంధుకు ధరఖాస్తులు చేసుకోవాలి

నడిగూడెం, డిసెంబర్ 23 ప్రభాతవార్త

2022-23 యాసంగి రైతుబంధుకు అర్హులైన రైతులు ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి రాజగోపాల్‌రావు తెలిపారు. 2022 డిసెంబర్ 20 నాటికి కొత్త పాస్ పుస్తకాలు వచ్చి ఆన్‌లైన్ ధరణిలో డిఎస్ అయిన రైతులు ఒక్కసారి కూడా రైతుబంధుకు ధరఖాస్తు చేసుకోని వారు ఈ పథకానికి ధరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ధరఖాస్తుతో పాటు భూమి పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు. బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులను ఆయా గ్రామాల ఏఈవోలకు అందజేయాలని కోరారు. వివరాలకు రైతులు ఏఈవోలను సంప్రదించాలన్నారు.

# తెలంగాణపై కక్షపూరిత వైఖరిని విడనాడాలి

అనంతగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై అనుసరిస్తున్న కక్షపూరిత వైఖరిని విడనాడాలని, రైతు వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా నిరసన దీక్షలో పాల్గొనడం జరిగిందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో వాణిజ్య భవన్ వద్ద భారీ నిరసన దీక్షలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్షపూరిత వైఖరితో కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఉపాధి హామీ పథకం కింద రైతులు నిర్మించుకున్న వ్యవసాయ కల్లాల నిర్మాణానికి ఖర్చు అయిన రూ. 151 కోట్లను తిరిగి చెల్లించాలని రాష్ట్రానికి నోటీసులు ఇవ్వడం, తెలంగాణ రైతులు నిర్మించుకున్న పంట ఆరబోత కల్లాలపై కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సిఎస్ఐ చర్చిలో చిల్డ్రన్స్ క్రిస్మస్ వేడుకలు




నడిగూడెం, డిసెంబర్ 23 ప్రభాతవార్త

స్థానిక సిఎస్ఐ చర్చిలో సీఎస్ఐ డేకేర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన డోర్నకల్ డయాసిస్ తల్లి విజయకుమారి పద్మారావు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచ శాంతి, పాప క్షమాపణ కొరకు నాడు యేసుక్రీస్తు పశువుల పాకలో జన్మించాడన్నారు. ఈ లోకంలో అనేక అద్భుతాలు చేశారన్నారు. అనంతరం ఆమెను ఘనంగా సన్మానించారు. నీ కార్యక్రమంలో భాగంగా డే కేర్ ప్రాజెక్టు చిన్నారులు ప్రదర్శించిన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కోదాడ గ్రూపు చర్చి కౌన్సిల్ చైర్మన్ జీవానందం, ఫాస్టర్ యేసుపాదం, పద్మాభాయి, పలువురు ఫాస్టర్లు పాల్గొన్నారు.

# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మునగాల, డిసెంబర్ 23 ప్రభాతవార్త



ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తూ జీవో నెంబర్ 44 జారీ చేసిన సందర్భంగా శుక్రవారం మునగాల బ్రాంచి పరిధిలోని అన్ని సహకార సంఘాల సీఈవోలు, సిబ్బంది ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, సీఈవోలు శ్రీనివాసరావు, ప్రభాకర్‌రావు, శ్రీనివాసరావు, బసవయ్య, గణేష్, నాగేందర్, యలమందరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌జిఎఫ్ కార్యదర్శి ఆజాంబాబా

మునగాల, డిసెంబర్ 23 ప్రభాతవార్త



2022-24 విద్యా సంవత్సరాలకు గాను జిల్లా నూతన పాఠశాలల క్రీడల కార్యదర్శిగా ఎండి ఆజాంబాబాను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రెండు సంవత్సరాల కాలంలో జిల్లాలో పాఠశాలల క్రీడలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, క్రీడల ఔన్నత్యాన్ని పెంపొందించడానికి తన సహాయ సహకారాలు అందిస్తానని ఆజాంబాబా తెలిపారు.

## బోద వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

*నడిగూడెం, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని సిరిపురం గ్రామంలో వైద్య సిబ్బంది బోద వ్యాధికారక మైక్రో ఫైలేరియా, లార్వా పూత నమూనాలను సేకరించారు. 40 మంది సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కార్యక్రమాన్ని చేపట్టారు. 20 బృందాలుగా ఏర్పడి 500 మంది పూత నమూనాలు సేకరించారు. ప్రత్యేకంగా పరిశీలించి బోదకారక క్రిములు ఏమైనా ఉన్నాయా అనే విషయమై పరీక్షలు నిర్వహించనున్నట్లు వైద్యాధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. బోద వ్యాధి రాకుండా నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆలె ్బండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ



బిక్షపతి, ఎంపిటిసి జ్యోతి, యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరాజు, అంజన్న, విజయ్‌కుమార్, మహేష్, విజయ, రమాదేవి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు దేశానికి వెన్నుముక

*కోదాడ రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

రైతు దేశానికి వెన్నుముక అని అటువంటి రైతులను గౌరవించడం మనందరి భాధ్యత అని శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపకులు శనగల జగన్‌మోహన్‌రావు అన్నారు. శుక్రవారం జాతీయ రైతు దినోత ్సవాన్ని పురస్కరించుకుని అనాధాశ్రమంలో రైతు బాణోతు వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. దేశ రక్షణలో సైనికుడు ఏ విధంగా ప్రాణాలకు తెగించి పోరాడుతాడో రైతు కూడా అదే విధంగా దేశంలోని ప్రజలందరికీ అన్నం పెట్టేందుకు ఆరుగాలం శ్రమిస్తాడని ఈ సందర్భంగా రైతు సేవలను కొనియాడారు. రైతు



లేనిదే రాజ్యం లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సేవా సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక అతిధి అధ్యాపకుల నియామకానికి ధరఖాస్తులు

*కోదాడ టౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిధి అధ్యాపకుల నియామకాలకు అరు ్హలైన ఆసక్తి గల అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నాగు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగులో 02, పొలిటికల్ సైన్స్‌లో 03 పోస్టులకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 29వ తేదీ వరకు కార్యాలయంలో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు పిజిలో 55 శాతం మార్కులు కలిగి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. పిహెచ్‌డి, నెట్, సెట్ భోదనానుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

## మరమ్మత్తులకు నోచుకోని బోరింగ్ పంపు

*మునగాల, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కొకి ్కరేణి గ్రామంలోని చేతిపంపు మరమ్మత్తులకు గురై నెలలు గుడుసు ్తన్నా నేటికీ అధికారులు పట్టించుకోవడం లేదని సామాజిక కార్యకర్త యల్లావుల సైదులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రం సమీపంలో ఉన్న చేతి పంపు నుండి నీరు తీసుకువచ్చి చిన్నారులకు వంట చేయాల్సి ఉంటుందని, పంపు మరమ్మత్తులకు గురి కావడంతో ఇబ్బందిగా మారిందన్నారు. చిన్నారుల మరుగుదొడ్లు, మూత్రశాలకు వెళ్లాలంటే నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని, దీంతో చిన్నారులు సీజనల్ వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి చేతి పంపును మరమ్మత్తులు చేయించి వాడకంలోకి తీసుకురావాలని ఆయన ప్రభుతా ్వన్ని కోరారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

*కట్టంగూర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



మండలంలోని బొల్లేపల్లి తెలుగు బాప్టిస్ట్ చర్చిలో శుక్రవారం సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని మాట్లాడుతూ ఏస్తు క్రీస్తు ప్రవచించిన ప్రేమ, కరుణ, శాంతి అనే సుగుణాలను పాటిస్తే అందరి జీవితాల్లో సుఖశాంతులతో నిండుతాయన్నారు. ఏస్తుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ప్రభావితం చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ హోము రాజు, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, బొల్లేపల్లి ఎంపిటిసి వల్లపు నాగలక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచి జంజిరాల శైలజవెంకన్న, మాజీ ఎంపిటిసి రాజ్యలక్ష్మి,పుట్ట వెంకన్నగౌడ్, రామలింగయ్యగౌడ్, పొడిచేటి వెంకన్నగౌడ్, యాదగిరి, చింతల శేఖర్‌రెడ్డి, సత్తయ్య,ఆంజనేయులు కృపారావు,ఆదాం రాజు, విక్టరీ పాల్గొన్నారు.

## సుక్క ఆనందం సేవలు చిరస్మరణీయం



*కట్టంగూర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సేవలో సుక్క ఆనందం చేసిన సేవలు ఎంతో చిరస్మరణీయమని టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మునుకుంట్లలో సుక్క ఆనందం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సుక్క ఆనందం మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా, డీలర్, ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుక ్క ఆనందం కుమారుడు, హైద్రాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుక్క వెంకన్న, బాషపాక పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి : ఏఓ

*కట్టంగూర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

డిసెంబర్ 20వ తేదీవరకు కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చిన వారు, అన్‌లైన్ ధరణిలో డిఎస్ అయిన వారు, ఒక్కసారి కూడా రైతు బంధు తీసుకోని వారు ఎవరైనా ఉంటే యాసంగి రైతుబంధు కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సంకోజు శ్రీనివాస్ కోరారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఇంతకు ముందు అనగా గడిచిన వానాకాలంలో బ్యాంక్‌పాస్‌బుక్ జిరాక్స్ ఇచ్చి, రైతు బంధు వచ్చి ఉన్న రైతులు మళ్ళీ ధరఖాస్తు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. యాసంగి రైతు బంధు కొరకు రైతులు తమ దరఖాస్తు ఫారంతోపాటు, భూమి పట్టా బుక్క జీరాక్స్, ఆధార్ కార్డు జీరాక్స్, బా ్యంక్ పాస్ బుక్‌ను అందజేయాలని కోరారు. పూర్తివివరాలను మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## క్రైస్తవులకు దుస్తుల పంపిణి

*పెన్‌పహాడ్, డిసెంబర్ 23,*



ప్రభాతవార్త: మండల పరిధిలోని లింగాల గ్రామంలో చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ప్రార్ధన మందిరం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆశీస్సులతో ప్రభుత్వం క్రిస్మస్ సందర్భంగా కానుకలుగా అందించిన దుస్తులను క్రైస్తవులకు శుక్రవారం పంపిణి చేశారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిఆర్ఎస్ మహిళా జిల్లా నాయకురాలు గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్‌రెడ్డి, కార్మిక విభాగం మండల అధ్యక్షులు రణపంగ సైదులు, మాజీ మత్స్యశాఖ అధ్యక్షులు రణపంగ దుర్గయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ గౌరవిస్తుందని తెలిపారు. అనంతరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రణపంగా దుర్గయ్య, టిఆర్ఎస్ నాయకులు రణపంగా నరసయ్య, సంఘ పెద్దలు వీఆర్వో దుర్గయ్య, రణపంగా రాములు, దుర్గయ్య, మొండి కత్తి వెంకటయ్య, బక్కయ్య, సీతమ్మ, తిరుపమ్మ, ఎల్లమ్మ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కీడాకారులకు ఘన సన్మానం

*డిండి,డిసెంబర్ 23 ప్రభాతవార్త*



32వ సబ్ జూనియర్ కబడ్డీ రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో జడ్పీహెచ్ఎస్ చెరుకుపల్లి విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారు. ఈనెల 16నుంచి 19వతేదీవరకు తెలంగాణలోని మంచిర్యాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌లో డిండి మండలంలోని చెరుకుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు శైలజ, శ్రేష్ఠ, అభినయ శ్రీ, రాఘవిలు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నల్గొండ జిల్లా జట్టు మొదటి బహుమతి పొందటంలో ముఖ్యపాత్ర వహించారు. ఈసందర్భంగా రాష్ట్రస్థాయిలో మంచి ప్రదర్శన కనపరిచిన విద్యార్థులను తీర్చిదిద్దన పాఠశాల పిఈటి నిమ్మల లెనిన్‌బాబును సన్మానించారు. ఈ కార్యక్రమంలో తూం వసుమతి, తూం సుమీత్, మాణిక్యమ్మ, పాఠశాల హెచ్ఎం అడపాల రాంరెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

*నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 23 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలో క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకునే క్రైస్తవ మత వేడుకలలో భాగంగా శుక్రవారం ప్రముఖ గుండె వైద్య నిపుణులు రాపోలు కరుణాక ర్, ఆయన సతీమణి కెబ్సిరా దంపతులు సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీసెస్ క్రీస్తు ప్రేమ, దయ, ఓర్పు, సహనంతో జీవించాలని మానవాళికి ప్రబోధించినట్లు వా రు తెలిపారు. జిఎం. తిరుపతయ్య, సత ్యనారాయణ, భరత్‌రెడ్డి, జిల్లా కోఆర్డి నేటర్ గోవిందరావు తదితరులు ఉప ్యసించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, కట్ట మాధవి, ఉపాధ్యాయులు సైదులు, శ్రీదే వి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, విజయ్‌కుమార్, కోటిరెడ్డి, సబియా, బొంతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ పట్ల రైతులకు అవగాహన కల్పించాలి

<u>భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :</u>

ఆయిల్‌ఫామ్ సాగుపట్ల రైతులకు అవగాహన కల్పించి పెద్దఎత్తున సాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం కాన్ఫరెన్స్ హాల్‌లో ఉద్యానవన, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్, జాయిన్ మెటాసిమ్, పిన్లెక్స్, కొఠారి, మహేంద్ర డ్రిప్ ఇరిగేషన్ ప్రతినిధులతో ఆమె సమావేశమై జిల్లా ఆయిల్‌ఫామ్ సాగుపై సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఆయిల్ ఫామ్‌కు సంబందించి 6150 ఎకరాల లక్ష్యానికి గాను ఇప్పటికీ 983 రైతుల ద్వారా 4812 ఎకరాలకు సాగు గుర్తించడం జరిగింది. ఇంకా ఎక్కువ సంఖ్యలో ఆయిల్‌ఫామ్ సాగువైపు రైతులను ప్రోత్సహించేలా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడి సహకారాలను రైతులకు వివరించాలని, ఒక్క ఆయిల్‌ఫామ్ మొక్క రూ.20కి అందిస్తున్నట్లు డ్రిప్ ఇరిగేషన్ కోసం పెద్ద రైతులకు 80 శాతం, చిన్నకారు రైతులకు 90 శాతం, ఎస్సి,ఎస్టి రైతులకు 100 శాతం సబ్సిడి అందిస్తున్నట్లు తెలిపారు. వివరాలను క్షేత్రస్థాయిలో రైతులకు వివరించాలని వ్యవసాయ విస్తరణ అధికారుల సమన్వయంతో రైతులకు సలహాలు, సూచనలు అందించాలని ఆదేశించారు. డ్రిప్ కంపెనీల ప్రతినిధులు గుర్తించినా రైతుల భూములను త్వరగా సర్వే చేసి వారికి డ్రిప్ సౌకర్యం



అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇందులో డ్రిప్ కంపెనీల పాత్ర కీలకమన్నారు. అలాగే ఆయిల్‌ఫెడ్ సిబ్బంది రైతులకు మేలైన మొక్కలను సకాలంలో అందించి అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఉద్యావన అధికారి అన్నపూర్ణ, టిఎస్ ఆయిల్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక అర్వపల్లి హాజ్రత్ ఖాజా నసిరుద్దీన్ బాబా దర్గా

**-ఉర్సు ఉత్సవాలలో భాగంగా గంధం ఊరేగింపులో పాల్గొన్న మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కిషోర్ కుమార్**

<u>అర్వపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త :</u>

మత సామరస్యానికి ప్రతీక హాజ్రత్ ఖాజా నసీరుద్దీన్ బాబా ఉర్సు అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా జాజిరెడ్డి గూడెం మండం అర్వపల్లిలోని మసీద్‌లో సాంప్రదాయ పద్దతీలో ప్రార్థన నిర్వహించిన అనంతరం గంధం ఉరేగింపును మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దర్గాకు వందల ఏళ్ల చరిత్ర ఉందని, సూర్యాపేట జిల్లా ప్రజలే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు దర్గాని దర్శించుకుంటారన్నారు. హిందువులు, ముస్లింలు ఐక్యమత్యంతో జరుపుకునే ఉర్సు ఉత్సవమని, ఇదే సాంప్రదాయాన్ని భవిష్యత్‌లో కొనసాగించాలన్నారు. అనంతరం దర్గా పురవీధుల గుండా గంధం ఊరేగింపు సాగింది, స్థానిక ఎమ్మెల్యే కిషోర్‌తో పాటు మంత్రి గంధం పెట్టెలను స్వయంగా మోసుకుంటూ ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకువెళ్ళారు. ముతవల్లులు ధర్మ కార్యక్రమాలను నిర్వహించారు. గంధం ఊరేగింపులో మార్ఫా వాయిద్య కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

# కాలుష్య నియంత్రణ పాటించకపోతే కఠిన చర్యలు

<u>భూదాన్‌పోచంపల్లి రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :</u>

కాలుష్య నియంత్రణ పాటించకపోతే తీవ్ర పరినామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు. పురపాలక కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం మండల మరియు పట్టణంలో గత వారం రోజులుగా కెమికల్ కంపెనీలు వదిలే విష వాయువులతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల నేపద్యంలో కెమికల్ కంపెనీల ప్రతినిదులు మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెమికల్ కంపెనీలు తమ స్వలాభం కోసం ఇష్టానుసారంగా జల, వాయు కాలుష్యాలను కొనసాగిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల వైఫల్యంతోనే ఈ పరిస్థితి దాపురించిందని అధికారులను హెచ్చరించారు. ఇకనైనా పొల్యూషన్ అధికారులు కంపెనీలపై నిఘా పెట్టి కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్



ఎంపిపి పాక వెంకటేశ్ యాదవ్, ఎంఆర్ఓ వీరాబాయి, ఎంపిడిఓ బాలశంకర్, ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సామ రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, పొల్యూషన్ బోర్డు ఏఈ సంజీవ, సర్పంచ్‌లు వస్పురి పారిజాత, కాలుష్య నివారణ కమిటి సభ్యులు ఆదిమూలం శ్రీనివాస్, సిలివేరు శేఖర్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

## భారీగా హాజరైన బిఆర్ఎస్ శ్రేణులు

<u>ప్రభాతవార్త ప్రతినిధి సూర్యాపేట</u>

తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధి హామీ పనులుపైన కేంద్రం బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీగా ధర్నాను నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలోని ఆపార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి కేంద్రానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ ధర్నాలో ఆపార్టీ జిల్లా బీఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్‌కుమార్, శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్, జెడ్పీ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు, రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఎ రజాక్ డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ , జిల్లా గ్రంధాలయ చైర్మన్



నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వర్లు, జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణగౌడ్,స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ అన్నపూర్ణ,బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ చైర్మన్ లు, మున్సిపల్ చైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటసీలు, కౌన్సిలర్లు,ఎంపిటిసి లు, సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతుబంధు సమితి సభ్యులు, రైతులు , స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిట్టా పరామర్శ

<u>బీబీనగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :</u>

మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన బోయపల్లి నర్సింహారెడ్డి కుమారుడు బోయపల్లి అనీల్‌కుమార్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. బీజెపి రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణరెడ్డి శుక్రవారం నర్సింహ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సోమారం శంకర్, సామల ప్రవీణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# మహారాష్ట్రలో ఎమ్మెల్యే జోగురామన్న ప్రచారం



<u>ఆదిలాబాద్, ప్రభాతవార్త:</u>

జాతీయ పార్టీగా ఎదిగిన బీఆర్ఎస్ పార్టీకి మహారాష్ట్రలో విశేషమైన ఆదరణ లభిస్తోంది. మహారాష్ట్రపై పార్టీ అధిష్టానం సైతం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో జనవరి మొదటి వారంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాందేడ్‌లో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే జోగురామన్న మహారాష్ట్రలోని రాజురా నియోజక వర్గంలో పర్యటించి స్థానిక నేతలతో సమావేశమయ్యారు. రాజురా స్వతంత్ర భారత పక్ష పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే వామన్‌రావు శతవ్‌తో పలు సుదీర్ఘంగా చర్చించారు. రాజురా మాజీ ఎమ్మెల్యే వామన్‌రావు శతవ్ మాట్లాడుతూ తెలంగాణలో సమర్ధవంతమైన పాలన అందిస్తున్న బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

# ధ్యాన మహా చక్రదంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

**-సీనియర్ పిరమిడ్ మాస్టర్ మహేందర్ యాదవ్**

<u>ఆదిలాబాద్, ప్రభాతవార్త:</u>



హైదరాబాద్‌లోని కడ్తాల్లో నిర్వహిస్తున్న ధ్యాన మహా చక్రంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సీనియర్ పిరమిడ్ మాస్టర్ మహేందర్ యాదవ్ కోరారు. మండల కేంద్రంలోని పూలాజీ బాబా ధ్యాన మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బ్రాహ్మర్షి పితామహ పత్రీజి మహా క్షేత్రంలో ఈనెల 21 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ధ్యాన మహా చక్రంలో వివిధ రాష్ట్రలతో పాటు వివిధ దేశాల నుంచి ఎందరో మంది ధ్యాన గురువులు వస్తున్నారన్నారు. లక్షల మందితో నిర్వహించే ధ్యాస మహా చక్రంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. అనంతరం తలమడుగు ధ్యాస మందిరానికి సత్రం జీలు, ఇతర వస్తువులను అందజేశారు. ఇందులో సీనియర్ పీరమిడ్ మాస్టర్ వెంకట్, ధ్యాన మందిరి కమిటీ అధ్యక్షులు కాటిపల్లి సురేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నిలగిరి అశోక్, రైతుబంధు జిల్లా డైరెక్టర్ సునీతారెడ్డి, ధ్యాన మందిరి కమిటీ సభ్యులు రాకేష్, కేశవ్, నారాయణ, పొచ్చన్న, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు

# ప్రధానమంత్రి ఉపాధికల్పన పథకాలపైన అవగాహన

మంథని - ప్రభాతవార్త




ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రధానమంత్రి ఉపాధికల్పన పథకంపై స్థానిక ఎంపిడివో కార్యాలయంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మధుసూదనాచారి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన కార క్రమంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద తయారీ సేవా రంగ పరిశ్రమల స్థాపనకు కేంద్రప్రభుత్వం అందిస్తున్న సబ్సీడీలపైన అవగాహన కల్పించారు. 18సంవత్సరాలు నిండిన ఉత్సాహవంతులైన యువకులు, చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు ఆసక్తి గలవారు స్వచ్ఛంధ సంస్థలు, స్వశక్తి మహిళా సంఘాలు సొసైటీ రిజిస్ట్రేషన్ కింద రిజిస్టర్ అయిన సంస్థలు ధరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు, ఉపాధి కల్పనా పథకాల కింద ఇదివరకు లబ్ధిపొందిన వారు ధరఖాస్తు చేసుకోవటానికి వీలులేదన్నారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం ద్వార లాభాలు ధరఖాసు విధానం అదే విధంగా ఇది వరకు ప్రారంబి ంచిన వ్యాపార వివరాలు తెలిపేందుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఇవో శ్రీనివాస్‌రెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటేశ్వర్లు, డిపిఎం రవి, మంథని లోని వివిధ బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

## కారు ప్రమాదానికి కారణం అధికారుల నిర్లక్ష్యం

### - సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని పట్టణంలో శుక్రవారం తెల్లవారుజామున ఆర్టీసీ డిపో వద్ద జరిగిన కారు ప్రమాదం పూర్తిగా అధికారుల నిర్లక్ష యం మూలంగానే జరిగిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ ఆరోపించారు. శుక్రవారం కారుప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రధాన రహాదారిపైన ఆర్అండ్‌బి అధికారులు, విద్యుత్ శాఖ అదికారులు, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే నేడు కారు ప్రమాదం జరిగిందని ప్రమాదం తీవ్రస్థాయిలో జరిగినను ప్రాణనష్టం జరుగకపోవటం అదృష్టమన్నారు. ఈ ప్రాంతంలో అనేక ప్రమాదాలు జరిగినను ఏలాంటి జాగ్రత్తలు తీసుకోలేదన్నారు. రోడ్డు మద్యలో కేవలం ఒకే విద్యుత్ స్థంబం పెట్టడం అక్కడివరకు డివైడర్ లేకపోవటంతో రాత్రి సమయంలో స్థంభం కనిపించపోవటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ ఏలాంటి హెచ్చరికలు లేకపోవటం, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయటంలో అధికారులు విఫలమైయ్యారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైన మూడుశాఖల అదికారులు స్పందించి ఇక్కడ ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ముత్తారం జూనియర్ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ షేక్ లాయక్ అలీ హాజరై కేక్ కట్ చేసి పంచారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పైండ్ల శంకర్, అధ్యాపకురాలు ఎన్.జేరుషా కళాశాల విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసినందుకు అధ్యాపకులు జేరుషా, శంకర్‌లను ప్రిన్సిపాల్ షేక్ లాయక్ అలీ అభినందించారు.

## రైతు బంధుకు దరఖాస్తు చేసుకోవాలి

ముత్తారం, ప్రభాతవార్త.

కొత్తగా పాసు బుక్కులు వచ్చిన వారు, ఆన్‌లైన్ ధరణిలో డిఎస్ అయిన వారు, ఒక్కసారి కూడా రైతు బంధుకు దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే వెంటనే యాసంగి రైతు బంధు పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఎఇఓ మౌనిక ఒక ప్రకటనలో సూచించారు. గడిచిన వానాకాలంలో బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ ఇచ్చి, రైతు బంధు వచ్చిన రైతులు మళ్లీ దరఖాస్తు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రైతు బంధు కోసం దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు, భూమి పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ ఇవ్వాలని సూచించారు.

## రైతుబంధుకు నూతన దరఖాస్తుల స్వీకరణ ఏఓ మోహన్

రామగిరి, డిసెంబర్23, ప్రభాతవార్త



మండలంలోని రైతులు డిసెంబర్ 20వరకు నూతనంగా పట్టదారు పుస్తకాలను పొందిన వారందరి నుంచి రైతుబంధు పథకంకు దరఖస్తులు స్వీకరించడం జరుగుతుందని ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి భూక్య మోహన్ శుక్రవారం ప్రకటనలో కోరారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని కల్వచర్ల, లొక్కకేసారం, రత్నాపూర్, మేడిపల్లి, పన్నూరు, బేగంపేట్, ఆదివారంపేట్, బుధవారంపేట్, లద్నాపూర్, వెలగలపహాడ్, సుంద్దిళ్ల, ముస్త్యాల, జల్లారం, ఉప్పర్లకేసారం గ్రామాల్లోని పలువురు రైతులు ఇటీవలే 20వరకు ధరణిలోంచి నూతనంగా పట్టదారు పుస్తకాలను పొందారని వారందరూ మండల ఏఈఓల వద్ద నూతన దరఖాస్తులను చేసుకొని రైతుబంధు పథకంను పొందాలని అన్నారు. గత వర్షకాలంలో దరఖాస్తులు సమర్పించివారు మళ్ళీ ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు. నూతనంగా దరఖాస్తులు చేసుకొనే వారు దరఖాస్తుతో పాటు భూమిపాసు బుక్ జిరాక్స్, తాసీల్దార్ డిజిటల్ సంతకం డిఎస్ పేపర్, ఆదార్‌కార్డు జీరాక్స్, బ్యాంకు బుక్ జీరాక్స్‌లతో తమతమ రైతు వేధికల్లో ఏఈఓల వద్ద దరఖాస్తులను సమర్పించాలని మండల వ్యవసాయాధికారి భూక్య మోహన్ ప్రకటనలో కోరారు.

## టార్గెట్ డిసెంబర్ 31 ?

### - వెనుకాడుతున్న సబ్ కాంట్రాక్టర్లు
### - సంవత్సరాలు గడుస్తున్న నానుతున్న సమస్య

గోదావరిఖని, ప్రభాతవార్త.




రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) బాధితుల సమస్యల అలాగే మిగిలి పోతుంది. దాదాపు రెండు సంవత్సరాల కాలం గడిచి వందలాది మంది బాధితులు రామచంద్రా అంటూ రోధిస్తు న్నప్పటికీ ఏ నాయకుని గుండె కరగడం లేదు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో కాంట్రాక్టు కార్మికుల విషయంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసి కోట్లాది రూపాయలు వసూలు చేసిన దళారులు సబ్ కాంట్రాక్టర్లు నుంచి అన్యాయంగా వసూలు చేసిన డబ్బులు వాపస్ కావాలని కార్మికులు ఎన్నో ఉద్యమాలు చేశారు. రామగుండం ప్రజాప్రతినిధి ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు అన్ని విధాలుగా సహకరిస్తానని ఎన్ని సార్లు హామీలు ఇచ్చిన హామీలు అలాగే ఉండిపోతున్నాయి. అమాయక కార్మికుల నుంచి ఒక్కొక్క ఉద్యోగానికి అయిదు నుంచి ఎనిమిది లక్షల రూపాయలు అక్రమంగా వసూలు చేసిన వారు తిరిగి డబ్బులు వాపస్ ఇవ్వడానికి ధైర్యం చేయడం లేదు. గడిచిన మూడు నెలలుగా వాయిదాలతోనే సరిపోతుంది. కార్మికులు నోరు మూసుకొని డబ్బుల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ వాయిదా గోదావరిఖని ఎసిపి సమక్షంలో ఒ ప్పందం జరిగిందని, ఈ సారి తప్పక డబ్బులు వస్తాయనే ధీమాలో కార్మికులున్నారు. అయితే ఇద్దరు సబ్ కాంట్రాక్టర్లలో ఎవరూ కూడా అఖిల పక్షం నాయకులు చెప్పిన డబ్బులు వాపస్ చెల్లించడానికి ముందుకు రావడం లేదని తెలిసింది. ఈ డిసెంబర్ 31వ తేదీ వరకు డబ్బులు వాపస్ ఇవ్వకుంటే కార్మికులు ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది.

## కాకతీయ హైస్కూల్‌లో ముందస్తు క్రిస్‌మస్ వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని కాకతీయ హైస్కూల్‌లో శుక్రవారం ముందస్తు క్రిస్‌మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా హజరైన గోదావరిఖని ఫా స్టర్ శ్యామ్యూల్ సుందర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రపంచానికి శాంతిని భోదించిన మహానీయుడని ఆయన అన్నారు. ఈసందర్భంగా ఆయన ఆలపించిన గీతాలు పలువురి ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్స్‌పాల్ ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ యేసుక్రీస్తు భోధనలు ఆచరణీయమన్నారు. విద్యార్థులు అన్ని మతాలను గౌరవిస్తూ విలువలతో విద్యనుఅభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ జాన్‌వాసా, పాఠశాల డైరక్టర్లు రవికిరణ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వేడుకలు, సంస్కృతిక కార్యక్రమాలు

రామగిరి, డిసెంబర్23, ప్రభాతవార్త



సింగరేణి 133వ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా మండలంలోని సెంటీనరీకాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఆర్జీ3, ఏపిఎల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి వేడుకలను సంబంధిత అధికారులు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈవేడుకల్లో భాగంగా వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి కార్మికులకు, కారికుల కుటుంబాల సభ్యులను కన్నువిందు చేశారు. అదే విధంగా ఈ 133వ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌లను ఆర్జీ3,ఏపిఎల జీయంలు తన్నీరు వెంకటేశ్వరరావు, ఎన్‌వికె శ్రీనివాస్‌లు ప్రారంభించారు. అదే విధంగా గనుల్లోని వివిధ యాంత్రాలను వాటి పనీ తీరును కార్మికుల కుటుంబాలకు అర్థమయ్యేలా భారీ యంత్రాలకు సంబంధించిన డెమోలను పరిశీలించారు. అనంతరం సాయంత్రం కార్యక్రమంలో సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి కార్మికులను ఉత్తేజపరిచారు. అనంతరం ఉత్తమ పర్యావరణహిత క్వార్టర్లుగా ఎంపికైన వారికి, అదే విధంగా ఆవిర్భావ దినం పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి, ఉత్తమ ఉద్యోగులకు, అధికారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ, ఏరియా ఉపాధ్యక్షులు, తదితర అధికారులున్నారు.

## పాఠశాలకు సౌండ్ సిస్టం, క్రీడా సామాగ్రి వితరణ

ముత్తారం, ప్రభాతవార్త.

మండలంలోని ఖమ్మంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గ్రేటర్ అట్లాంటా తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ సౌండ్ సిస్టం, క్రీడా సామాగ్రిని అందించారు. 25వేల రూపాయల విలువజేసే సౌండ్ సిస్టం, 5వేల రూపాయల విలువజేసే క్రీడా సామాగ్రిని శుక్రవారం గ్రామ సర్పంచ్ సముద్రాల రమేష్ సమక్షంలో పాఠశాలకు ప్రభాకర్ అందజేశారు. భవిష్యత్‌లో మరింత సహాయం చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రభాకర్ అన్నారు. ఎక్కడో విదేశాలలో స్థిరపడి మాతృ దేశంపై ఉన్న మక్కువతో ఇక్కడ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ప్రభాకర్, రజిత దంపతులను సర్పంచ్ సముద్రాల రమేష్ అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె.అనురాధ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్ హోమ్‌కేర్‌లో క్రిస్మస్ వేడుకలు

*భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*



పట్టణంలోని టీచర్స్ కాలనీలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నడుస్తున్న గ్రేష్ చిల్డ్రన్ హోమ్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించి ప్రి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటి చైర్మన్ జయశ్రీ, గ్రేస్ హోం నిర్వహకులకు జాన్‌ప్రసాద్, జిల్లా బాలల సంరక్షణ అధికారి సైదులు, గ్రామీణ అభివృద్ధి సంస్థల ఏపిఎం రమణ, నవభారత్ యూత్ అధ్యక్షులు తరుణ్, కార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వడపర్తి గ్రామ పంచాయతీ అభివృద్ధి పదంలో ముందు

*భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*




యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామ పంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి తనవంతుగా గొప్ప సహాయ సహకారాలు అందించినందుకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ భువనగిరి ఆద్వర్యంలో కృష్ణారెడ్డిని హృదయపూర్వకంగా అభినందించి శాలు వాలతో సన్మానించారు. అలాగే ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ వడపర్తి గ్రామం దేశంలో గర్వించదగ్గ గ్రామంగా ఎదగాలని దానికి సర్పంచ్ సహాయసహకారాలు కావలని అన్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి బా ్యంకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వైఎస్ఆర్‌టిపి ప్రధాన కార్యదర్శిగా సోహెల్

*భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*



వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పట్టణ మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శిగా అర్బన్ కాలనీకి చెందని సోహెల్‌ను నియమిసూ ్త జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహార్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన ప్రాదాన్యత ఉంటుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ పార్టీ యువతను పార్టీ కార్యక్రమాలకు రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పార్టీ ఎదుగుదలను చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక చేస్తున్న దుష్ప్రయత్నాలు మాను కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు షకీల్, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నాల రమేష్, మైనార్టీ అధ్యక్షులు వాహెద్, పట్టణ అధ్యక్షులు సాయినివాస్, యూత్ అధ్యక్షులు ఆమెర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలి

*బీబీనగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*



విద్యార్థినీలు, మహిళలు ధైర్యంగా ముందుకు సాగుతూ అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్, జెడ్పీటిసి గోలి ప్రనితా పింగల్‌రెడ్డి అన్నారు. గురుకుల పాఠశాలలో కల్చరల్ ప్రోగ్రామ్స్ దిశా ఫర్ హర్ వాయిస్ పేరుతో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో ఉన్న క్లిష్ట పరిస్థితులను ఎలా ఎదుర్కొవాలో నేర్పుతున్న సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మి శ్రీనివాస్, వైస్ ప్రినిపాల్ హరిత, ఉపాధ్యాయులు భవాణి, స్వరూప, కరుణ తదితరులు ఉన్నారు.

## ఎస్సై శిక్షణ కోసం ఉచిత తరగతులు

*భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*



ఈ నెల 30 నుండి పిఎస్ అకాడమీనందు ఎస్సై, కానిస్టేబుల్స్, ఫిలిమ్స్, ఈవెంట్స్ పూర్తిచేసుకున్న నిరుద్యోగ అభ్యర్థుల మెయిన్స్ పరీక్ష కోసం బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి సహకారంతో ఉచిత కోచింగ్ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు పిఎస్ రెడ్డి అకాడమీ డైరెక్టర్ పులుసాని శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ఉచిత తరగతులను ఈ నెల 30 నుండి ప్రారంభించనున్నట్లు శుక్రవారం గూడూరు నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఉచిత కోచింగ్ తరగతుల కోసం అడిగారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన గూడూరుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటి నవీన్, సుదగాని విజయ్, రాజేష్, పల్లె నరేందర్ గౌడ్, బొజ్జ మణిరత్నం, లావణ ్య, మేఘన, సంధ్య, శోభ, గూడూరు నరోత్తంరెడ్డి, వల్దాస్‌రాజ్ కాలభైరవ తదితరులు పాల్గొన్నారు.

## జీనియస్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు

*భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*



స్థానిక జీనియస్ పాఠశాలలో శుక్రవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్.సత్యనారాయణ కేక్ కట్‌చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సన్మార్గంలో ముందుకు పోవాలని సూచించారు. అలాగే మంచి మార్గాన్ని ఎను ్నకుని ముందుకు సాగితే ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ గోపగాని రవి, ఉపాధ్యాయుడు తామస్ చాకో, జెయేస్, పిఈటి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన ఎంఈఓ

*వలిగొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*



మండలంలోని లోతుకుంటా మోడల్ స్కూల్‌లో 14 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై చికిత్స పొంది ఆస్టల్‌లో ఉంటున్న విద్యార్థులను ఎంఈఓ శ్రీధర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ సరిగ్గా పాటించక ఆహారం సరిగ్గా అందించకపోవడంతో విద్యార్థులు అనారోగ్యానికి గురికావడం బాధగా ఉందని, ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆస్టల్‌లో డ్రైనేజి సమస్య, విద్యార్థీనీలకు చలి కారణంగా వేడినీటి వసతిలేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు మొరపెట్టుకోగా సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

## మండల ప్రజలు రైతుబంధును సద్వినియోగం చేసుకోవాలి

*మోటకొండూర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*

రైతుబందు యాసంగి 2022-23కు గాను కొత్తగా పాస్ పుస్తకాలు డిసెంబర్ 20,2022 వరకు వచ్చిన వారు ఆన్‌లైన్ దరణిలో డిఎస్ అయిన వారు ఒక్కసారి కూడా రైతుబంధుకు దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే యాసంగి రైతుబంధు పథకానికి రైతులు ఏఈఓ వద్ద దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి సుబ్బూరి సుజాత శుక్రవారం రైతులకు సూచించారు. కావాల్సి న డాక్యుమెంట్స్ భూమి పాస్‌బుక్ జిరాక్స్, ఆదార్‌కార్డు జిరాక్స్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ సంబందింత మండల రైతువేధికలో ఏఈఓ వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## రైతుబంధు నిధులను క్రాఫ్‌లోన్ బకాయిలకు దారిమళ్లించొద్దు

*గుండాల, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*



ప్రభుత్వం పెట్టుబడి నిమిత్తం విడుదల చేసే రైతుబంధు నిధులను క్రాఫ్‌లోన్ బకాయిలకు దారి మళ్లించొద్దని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.హరిశ్చంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. చేతిలో పెట్టుబడిలేక వ్యవసాయ రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, నాలుగేళ్ల క్రితం ఇచ్చిన రుణమాఫి హామి నేటికి కార్యరూపం దాల్చకపోతుండడంతో బ్యాంకర్లు పంటరుణాల వసూళ్ల పూరిటా తీవ్ర ఇబ ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం పంట రుణాలకు వడ్డీ రాయితీ నిధులను తక్షణమే విడుదల చేయాలని, దీర్ఘకాళిక రుణాల మంజూరులో 6 శాతం వడ్డీ రాయితీ అమలు చేసి వ్యవసాయ రైతాంగానికి బాసటగా నిలవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా మాజీ ప్రధాని పి.వి.నర్సింహారావుకు నివాళులు

*చింతపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త*



మాజీ ప్రధాని పివి.నర్సింహారావు వర్ధంతిని పురస్కరించుకొని హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకలకు చింతపల్లి మండలం నుండి ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐసిసి నాయకులు దిగ్విజయ్‌సింగ్, ఏఐసిసి సభ్యురాలు పాల్వాయి స్రవంతి, చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి నర్సిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, జిల్లా నాయకులు కుందూరు పవన్‌కుమార్, జంగయ్యగౌడ్, పలువురు ముఖ్య నాయకులు వారిని కలుసుకొని అభినందనలు తెలియజేశారు.

## బెంగళూరు మార్కెట్‌యార్డును సందర్శించిన మాల్ మార్కెట్ కమిటి చైర్మన్ దంటు జగదీశ్వర్, డైరెక్టర్లు

*చింతపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త*



చింతపల్లి మండలపరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లో గల మాల్ మార్కెట్ యార్డు చైర మ్రన్ దంటు జగదీశ్వర్‌తోపాటు మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, డైరెక్టర్లు కలిసి తెలంగాణ రాష్ట్రంలో మార్కెట్ యార్డులలో జరుగుతున్న అభివృద్ధి విషయాలపై పరిశీలించేందుకు డైరెక్టర్ల బృందంతో వివిధ ప్రాంతాలలోని అభివృద్ధి చెందుతున్న మార్కెట్ యార్డులను పరిశీలించేందుకు టూర్ వెళ్లారు. అందులో భాగంగా శుక్రవారం కర్నాటక రాష్ట్రంలోనిబెంగళూరు మా ర్కెట్ యార్డును సందర్శించి అక్కడ రైతుల కోసం ఏర్పాటు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, మార్కెట్ అభివృద్ధి, పత్తి కొనుగోలు తదితర విషయాలపై తెలుసుకున్నారు. వీరి వెంట డైరెక్టర్లు, వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి, ఈరేటి మల్లేష్, నిరంజన్‌గౌడ్, వెంకటరెడ్డి, మార్కెట్ కమిటి సెక్రటరీ రఘునందన్‌రెడ్డి, శ్రీనివాస్, నాంపల్లి, మర్రిగూడ మండలాల మార్కెట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య పరిశ్రమలను మూసివేసి ప్రజల ప్రాణాలు కాపాడాలి



**భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :**

విష వాయువులను వెదజల్లుతున్న రసాయన పరిశ్రమలను మూసివేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావు అన్నారు. శుక్రవారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో విష వ్యాయువులు వెదజల్లుతున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలని బిజెపి ఆద్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. నిరసన కార్యక్రమంలో భాగంగా గాంధి విగ్రహానికి పూలమాల వేసి చౌటుప్పల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజి విగ్రహానికి పూలమాల వేసి సమావేశంలో మాట్లాడుతూ పోచంపల్లి మండల, పట్టణ ప్రాంతం ఒకవైపు, మూసి కాలుష్యంతో భూగర్భ జలాలు కలుషితమై ఇక్కడ పండిన పంట ఈ ప్రాంత చెరువులోని చేపలు, ఈ ప్రాంత కూరగాయలు, ఈ ప్రాంత గొర్రెలు, మేకలు డిమాండ్ తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బిజెపి ఆద్వర్యంలో మూసి ప్రక్షాళన చేయాలని నిరసన చేపట్టినా ప్రభుత్వం చర్యలు చేపట్టలేదన్నారు. మరొకవైపు మండలం లోని పరిసర గ్రామాలు దోతిగూడెం, హైదర్‌పూర్ గ్రామాల్లో ఉన్న ఫార్మా కంపెనీల నుండి విషవాయువులు వెలువడడంతో పరిసర గ్రామాలతో పాటు పోచంపల్లి పట్టణానికి సైతం విష వాయువుల వాసనకి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే పరిశ్రమలపై చర్యలు చేపట్టకుండా కంపెనీలతో కమీషన్‌లకు కుమ్మక్కవుతున్నారని అన్నారు. కాలుష్యనియంత్రణ బోర్డు కూడా కంపెనీ యజమానులకు వత్తాసు పలుకుతున్నారని వారిపై ఎటువంటి చర్యలు చేపట్టడంలేదన్నారు. వెంటనే రసాయన కంపెనీల నుండి వెలువడే విష వాయువులను నియంత్రించాలని, నిబంధనలను పాటించాలని లేనిపక్షంలో కంపెనీలను మూసి వేయాలని ప్రజల పక్షాన బిజెపి ఆద్వర్యంలో పెద్ద ఎత్తున్న ఉద్యమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, జిట్టా బాల కృష్ణరెడ్డి, కర్ణాటి దనుంజయ్, పడాల శ్రీనివాస్, దాసరి మల్లేశం, సిఎన్‌ఆర్ రెడ్డి, నర్సింగ్‌రావు, పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, వీరారెడ్డి, చిక్క కృష్ణ, ఎన్నం శివ, సురకంటి రంగారెడ్డి, కొంతం శంకర్ గౌడ్, జిల్లా కార్యదర్శులు చింతల రామకృష్ణ, కేసారం కృష్ణారెడ్డి, మండల శాఖ అధ్యక్షులు చొక్కారెడ్డి, పట్టణ శాఖ అద్యక్షులు దోర్నాల సత్యగౌరి, మునునూరి యాదగిరి, బండిరాల సుశీల, పల్లెకాడి బస్వయ్య, పంతంగి వినయ్, వెంకటేశ్, కృష్ణ, నర్సింగ్‌రావు, వెంకటేశ్, లక్ష్మణ్, ఉపెందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ప్రయోజనాలే లక్ష్యంగా సహకార సేవలు

**కోదాడ రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



ఉద్యోగులు పూర్తి పారదర్శకంగా రైతులకు సేవలందించి వారి ఆధరాభిమానాలను పొందాలని జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సీఈవో ఎన్. మదన్‌మోహన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయంలో నల్లగొండ డిస్ట్రిక్టు కోఆపరేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్‌లతో కలిసి పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావు అధ్యక్షతన ఉద్యోగులతో సమీక్షా సమావేశం నిర్వహజంచారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యాంకును ఆదర్శంగా నిలిపేందుకు ఉద్యోగులందరూ పూర్తి పారదర్శకంగా రైతులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు నిబద్దతతో పని చేయాలన్నారు. బ్యాంకులో ఎటువంటి లోపాలు లేకుండా పూర్తిగా కంప్యూటరైజేషన్ ద్వారానే లావాదేవీలు జరిపి వ్యవస్థను ముందుకు నడిపించాలని సిబ్బందికి సూచించారు. లేని యెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కంప్యూటర్‌పై అవగాహన లేని ఉద్యోగులకు నల్లగొండ కార్యాలయంలో, హైద్రాబాద్ ప్రధాన కార్యాలయంలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సహకార ఉద్యోగస్తులు అందిస్తున్న సేవలతోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లక్ష్యానికి మించి రైతులకు అనేక స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్బంగా కార్యాలయ రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరును తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఇందిర, సీనియర్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, బ్రాంచి మేనేజర్ సుధాకర్, ఫీల్డ్ ఆఫీసర్ రఫీ, వెంకటనారాయణ, సీఈవో మంద వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే దేశానికి బిజెపి పీడ విరగడ

**కోదాడ రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



త్వరలోనే దేశానికి బిజెపి పీడ విరగడ అవుతుందని, సిఎం కెసిఆర్ సారధ్యంలోని బిఆర్‌ఎస్ దేశంలో వివిధ పార్టీలతో కలిసి కేంద్రంలో అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రైతులపై కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత వైఖరికి నిరసనగా జిల్లా కేంద్రంలో టిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, శానంపూడి సైదిరెడ్డి, జడ్పీ చైర్మన్ గుజ్జా దీపిక యుగంధర్‌రావు, రైతులు, బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. కల్లాల నిర్మాణాలకు ఉపాధి హామీ నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై అనుసరిస్తున్న కక్షపూరిత వైఖరిని విడనాడాలని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్షపూరిత వైఖరితో కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఉపాధి హామీ పథకం కింద రైతులు నిర్మించుకున్న వ్యవసాయ కల్లాల నిర్మాణానికి ఖర్చు అయిన రూ. 151 కోట్లను తిరిగి చెల్లించాలని రాష్ట్రానికి నోటీసులు ఇవ్వడం, తెలంగాణ రైతులు నిర్మించుకున్న పంట ఆరబోత కల్లాలపై కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. రైతులకు ఉపాధి హామీ నిధులు ఇవ్వమనడం సరికాదని, వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం ఇకనైనా రైతు వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని హితవు పలికారు.

# రైతుల ఆత్మహత్యలు లేని భారతదేశం కావాలి

**చిట్యాల,23డిసెంబర్, ప్రభాతవార్త:**

రైతుల ఆత్మహత్యలు లేని భారత దేశం కావాలని బిఎస్పీ నికరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మేడి ప్రియదర్శిని అన్నారు. శుక్రవారం జాతీయ రైతుదినోత్సవం సందర్భంగా ఏఆర్పటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పంట దిగుబడిలోనష్టాలపాలై రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేధనవ్యక్తం చేశారు. ప్రభుత్వం మద్దతు ధర పెంచి రైతులను ఆదుకోవాలని కౌలు రైతులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించలని ఆమె డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రివి మోసపూరిత వాగ్దానాలు

## ...... ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

**నకిరేకల్,23డిసెంబర్,ప్రభాతవార్త:**



ఎన్నికల ముందుసిఎం కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్ని మోసపూరితమైనవని హుజూరాబాద్ శాసన సభ్యులు, బిజెపి రాష్ట్ర నాయకులు ఈటెల రాజేందర్ ఆరోపించారు. బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమార్వో కార్యాలయంముందు శుక్రవారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఈటెల రాజేందర్ పాల్గొనిమాట్లాడారు. పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి ఎనమిదిన్నర ఏండ్లు గడుస్తున్నా సిఎం కెసిఆర్ హామి నెరవేర్చలేదని విమర్శించారు. కేంద్రం నుంచి నిధులుతెచ్చుకున న్ కెసిఆర్ ఇళ్లను నిర్మించలేదని, కేంద్రప్రభుత్వం ప్రదాని నరేంద్రమోడి నాయకత్వంలో 3కోట్ల ఇండ్లను నిర్మించిందన్నారు. మళ్లీ ఎన్నికల ముందు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని మోసపూరిత వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్నారని ఆరోపించారు. అంతే కాకుండా ఇల్లు కట్టుబడివ్యయం పెరుగుతున్న సందర్భంలో కేవలం 3లక్షల రూపాయలకే ఇండ్లు నిర్మించడం సాధ్యమవుతుందా అన్ని రాజేందర్ ప్రశ్నించారు. నకిరేకల్ నియోజకవర్గంలోఅర్హులైన పేదలందరికి ఇంటి నిర్మాణానికి 6లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో ధర్నాలకు అవకాశం లేకుండా ప్రశ్నించే గొంతుకలను తొక్కుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వ పాలన నిరంకుశత్వంగా కొనసాగుతుందని ఆరోపించారు. బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రసాయన పరిశ్రమలపై చర్యలు

## తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

**బీబీనగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :**



కొండమడుగు గ్రామ పరిధిలోని రసాయన పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలు ఉల ్లంగించి ఎదేచ్ఛగా నడుపుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ కాలుష్య నిర్మూలన సమితి ఆద్వర్యంలో శుక్రవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అజంతా కెమికల్ ఆస్టర్ ఇండస్ట్రీ రసాయన పరిశ్రమలు యదేచ్ఛగా భూగర్భ జలాలను కలుషితం చేయడంతో పాటు వాయుకాలుష్యంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేయడంతో గతంలో మూసివేస్తున్నట్లు పొల్యుషన్ అధికారులు ప్రకటించినప్పటికీ గడువు ముగిసినప్పటికినీ పరిశ్రమ యాజమాన్యాలు నిబందనలు ఇల్లంగించి గుట్టుచప్పుడు కాకుండా పరిశ్రమలు నడుపుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాలుష్యకారక పరిశ్రమలను శాశ్వతంగా తొలగించాలని, అదేవిదంగా ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న పరిశ్రమలపై, నడవడానికి దోహదపడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పిటిసి బాషబోయిన పెంటయ్య, చెరుకు బాస్కర్ గౌడ్, ఊటికొండ రాజు, బాస్కర్, దొడ్డి జంగయ్య, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్, స్వామి, మహేష్, కొండల్‌గౌడ్, దేశం ముత్యాలు, శ్రీరాములు, వెంకటేశ్, లక్ష్మయ్య, బాల్‌నర్సింహ, జహంగీర్, బాలకృష్ణ, ఎట్టెయ్య, గాండ్ల బాల్‌రాజు, ఎండి.అఫ్రోజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**నాగారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త:**

నాగారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారంసెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కూరం మణి వెంకన్న మాట్లాడుతూ క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యాక్రమంలో తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఎంపీడీవో శోభారాణి, ముక్కంటి సురేష్, ప్రసాద్, వెంకన్న, సురేష్, నవీన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.